


సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

బుధవారం 2, ఆగస్టు 2017, పేజీలు 20

టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం మేమే

- రాష్ట్రంలో అరాచక పాలన
- బంగారు తెలంగాణను మద్యం తెలంగాణగా మారుస్తున్నారు
- భూకుంభ కోణాలను దారి మళ్లించేందుకే తెరపైకి డ్రగ్స్..
- మిషనx -2019కి తుదిరూపం ఇచ్చిన అమితx షా
- వచ్చే ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాం
- బీజేపీ శాసనసభాపక్ష నేత కిషనx రెడ్డి

3

లక్ష్యం 366..

పంపిణీ చేసింది 32

- నారాయణపేట మండలంలో నత్తనడకన గొర్రెల పంపిణీ యూనిట్లు
- కర్నాటకలో లభించని ఎర్ర జాతి జీవాలు
- అయోమయంలో కాపర్లు

నారాయణపేట మండలంలో సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకం అమలుపై సందేహాలు నెలకొన్నాయి. కర్నాటకలో గొర్రెలు లభించకపోవడం, ఉన్న వాటికి అధిక ధరలు చెబుతుండడంతో కాపర్లు



అయోమయంలో పడ్డారు. మండలంలో మొదట 1,100 యూనిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించగా, జీవాల కొరతతో 366 యూనిట్లకు తగ్గించారు. పేరపళ్ల, సింగారం, జాజాపూర్, భైరంకొండ, కోటకొండలలో వాటిని అందించాల్సి ఉండగా, ఒక్క పేరపళ్లలోనే 32 యూనిట్లను అందించారు.

- నారాయణపేట రూరల్

వార్త 3లో..

జీవచ్ఛవాలుగా బతికే బదులు బయటకురండి

- టీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే సంపతx పిలుపు
- లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పర్యటనపై దళిత నేతలే దుర్భాషలాడటం దుర్మార్గం

7

అమ్మ ఒడికి దూరం



ఏఎనx ఎంల నిర్లక్ష్యంతో బాలింతలు అమ్మఒడి పథకానికి దూరమవుతున్నారు. వివాహిత గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టే వరకు పూర్తి వివరాలను మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేయాలి. ఈ ప్రక్రియ పీహెచ్‌సీలోనే జరగాలి. కానీ వారు వివరాలను కార్డులో నమోదు చేయడం లేదు. అందుకోసం ఇచ్చిన అన్‌మోల్ ట్యాబ్‌లనూ వినియోగించడం లేదు. ఈ కారణంగా కేసీఆర్ కిట్‌లతో పాటు మూడో విడతగా ఇచ్చే రూ.2 వేల ప్రోత్సాహకానికి బాలింతలు నోచుకోవడం లేదు. మరోవైపు శిశువు పుట్టిన 24 గంటల్లో వేయాల్సిన పలు టీకాలను నాలుగుగైదు రోజులైనా వేయకపోవడం గమనార్హం.

- మహబూబ్‌నగర్(వైద్య విభాగం)

- మాతాశిశు సంరక్షణ కార్డుల్లో అసంపూర్తి వివరాలు
- నమోదు చేయడంలో ఏఎన్‌ఎంల నిర్లక్ష్యం
- ట్యాబుల వినియోగానికి శిక్షణ ఇచ్చినా తెలియదంటున్న వైనం
- పుట్టిన 24 గంటల్లో వేయాల్సిన టీకాలు 4 రోజులైనా వేయని సిబ్బంది
- పట్టించుకోని పీపీ యూనిట్ ఏఓలు
- మెడికల్ ఆఫీసర్ల పర్యవేక్షణ కరువు
- టీకాల డబ్బులకు అనర్హులవుతున్న బాలింతలు
- జిల్లాలో 198 మంది వివరాలు పెండింగ్‌లో..
- అడ్డంకులను తొలగిస్తాం: డీఎంహెచ్ఓ

10,11



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పదోన్నతులు వెంటనే చేపట్టాలి

- సర్వీస్‌రూల్స్ ఆమోదం పొందినా ఆలస్యం తగదు
- ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలి
- పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణగౌడ్



మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు సంబంధించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నారాయణగౌడ్ కోరుతున్నారు. ఎంతో కాలంగా ఉపాధ్యాయ లోకం ఎదురుచూసిన ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌కు సంబంధించి రాష్ట్రపతి ఆమోదం పడిందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం గజిట్ కూడా విడుదల చేసిందంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పదోన్నతులు, బదిలీ సంబంధించి షెడ్యూల్ ప్రకటించి పారదర్శకంగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలంటున్నారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులందరికి బదిలీలు..

ఉపాధ్యాయులకు సంబంధించి 18 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించి కేంద్రం గజిట్ కూడా విడుదల చేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులందరికీ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి. అందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు లోకల్‌బాడి పాఠశాలల్లో పనిచేసే విధంగా బదిలీలు, పదోన్నతులు కల్పించాలి.

అర్హత గల వారికి జేఎల్‌గా పదోన్నతులు కల్పించాలి..

అర్హత గల స్కూల్ అసిస్టెంట్లకు 40 శాతం జూనియర్ లెక్చరర్స్ పదోన్నతులు కల్పించాలి. గతంలో ఇంటర్ బోర్డు అధికారిగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారి చక్రపాణి నిర్లక్ష్యం వల్ల ఉపాధ్యాయులకు సుమారు 18 ఏళ్ల పాటు తీవ్ర అన్యాయం జరిగింది. సర్వీస్‌రూల్స్ అమలు అయినందున జూనియర్ లెక్చరర్స్‌గా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి.

పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలి..

పాఠశాలలపై పర్యవేక్షణ ఉంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు, ఉపాధ్యాయులు సక్రమంగా పని చేసే అవకాశం ఉంటుంది. సర్వీస్‌రూల్స్ అమలు అయినందున రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీ డీఈఓ పోస్టులను వెంటనే పదోన్నతులు చేపట్టి భర్తీ చేయాలి. ఇన్‌చార్జి అధికారుల పాలనలో పర్యవేక్షణ సరిగ్గా లేక విద్యారంగం కుంటుపడుతోంది.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి..

ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి గత 2004 నుంచి అమలు అయిన సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. పాత పెన్షన్ విధానం అమలు కోసం పీఆర్టీయూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఇప్పటికే ఉద్యమాలు చేస్తున్నాం. సీపీఎస్ విధానం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం.

సర్వీస్‌రూల్స్ సాధనలో పీఆర్టీయూది కీలకపాత్ర..

ఏకీకృత సర్వీస్‌రూల్స్ సాధనలో పీఆర్టీయూ కీలకపాత్ర పోషించింది. తమ సంఘం నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్న కాటెపల్లి జనార్దన్ రెడ్డి, పుల రవీందర్, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి తేవడం పీఆర్టీయూ కీలకపాత్ర పోషించింది.

11వ పీఆర్‌సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి..

ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ప్రభుత్వం 11వ పీఆర్‌సీ కమిషన్ ను వెంటనే నియమించాలి. వచ్చే ఏడాదిలో కొత్త పీఆర్‌సీ అమలు చేయనున్నందున ఇప్పటి నుంచే కసరత్తు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేయాలి.

శిశు సంరక్షణ సెలవుల మంజూరు ఇలా..



నారాయణపేట : ఉద్యోగినులు తమ పిల్లల అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా శిశు సంరక్షణ సెలవులను మంజూరు చేస్తుంది. సేవా కాలంలో ఎప్పుడైనా 90 రోజుల పాటు ఈ సెలవులను పొందేలా ప్రభుత్వం సీసీఎల్ ఉత్తర్వులను జారీ చేసింది. అయితే సీసీఎల్ మంజూరులో ఎలాంటి నిబంధనలు పాటించాలన్నా అంశంపై పలువురిలో సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో సెలవుల మంజూరు, నిబంధనలు, తప్పులు జరిగితే బాధ్యులు ఎవరూ అనే అంశంపై ఓసారి పరిశీలిద్దాం.

- మొదటి విడత సీసీఎల్ మంజూరుకి ముందే సంబంధిత అధికారికి ఉద్యోగి నుంచి పిల్లల సంఖ్యపై డిక్లరేషన్ తీసుకోవాలి. 90రోజుల సీసీఎల్‌ను విడతలకు, పక్షం రోజులకు మించకుండా కనీసం ఆరు విడతల్లో మంజూరు చేయాలి. కనిష్ఠంగా ఒక్కరోజు సీసీఎల్‌ను మంజూరు చేయవచ్చు.
- ఉద్యోగి నెలకు ఇద్దరి కంటే ఎక్కువ సంతాన మున్నప్పుడు మొదటి ఇద్దరు పెద్ద పిల్లల వయసు 18 ఏళ్లు నిండే వరకు సీసీఎల్‌కు అనుమతిస్తారు. 40 శాతం ఆపై అంగ వైకల్యం కల్గిన పిల్లలు ఉన్నట్లయితే 22 ఏళ్ల వయసు వరకు వాటిని మంజూరు చేయాలి. ఇందుకోసం సదరం నుంచి జారీ చేసిన అంగ వైకల్యం ధ్రువీకరణ పత్రం మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి. మూడో సంతానం అవసరాల కోసం సీసీఎల్ మంజూరు చేయడం నిబంధనలకు విరుద్ధం. జనన తేదీ నిర్ధారణ కోసం పదో తరగతి మెమో, అధికారులు జారీ చేసిన జనన తేదీ ధ్రువపత్రాన్ని విధిగా సమర్పించాలి.

ఉద్యోగపర్వం

- ఉద్యోగినిపై పిల్లలు ఆధారపడి ఉండి వారితో కలిసి జీవిస్తేనే సీసీఎల్‌ను మంజూరు చేయాలి. దీనికి సంబంధించిన డిక్లరేషన్ ను తీసుకోవాలి. పిల్లల పరీక్షలు, అనారోగ్యంతో పాటు పిల్లల ఇతర అవసరాలకు సైతం సీసీఎల్‌ను వినియోగించు కోవచ్చు. ఐతే ఏ అవసరాలకు వాటిని కోరుతున్నారో దరఖాస్తులో స్పష్టంగా, వివరంగా రాయాలి.
- సీసీఎల్‌ను పొందడం హక్కు ఏమీ కాదు. కేవలం సెలవు పత్రాన్ని సమర్పించి సీసీఎల్‌పై వెళ్లరాదు. సంబంధిత అధికారి నుంచి ముందుగా అనుమతి పొందిన తర్వాతనే సీసీఎల్‌పై వెళ్లాలి. సంబంధిత కార్యాలయంపై పాఠశాల సాధారణ నిర్వహణకు ఇబ్బంది రాకుండా సెలవు మంజూరు చేసే అధికారి ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వాటిని అనుమతించాలి. ఉద్యోగి నుంచి అవసరమైన డిక్లరేషన్ , జనన తేదీ, ధ్రువీకరణ పత్రాలు తీసుకోకుండా సీసీఎల్‌ను మంజూరు చేసినట్లయితే మంజూరు చేసే అధికారిపై, తప్పుడు డిక్లరేషన్ , ధ్రువపత్రాలతో సీసీఎల్‌ను పొందితే సంబంధిత ఉద్యోగినిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు.

బినామీ దుకాణాలపై పంచనామా



దుకాణాన్ని సీజ్ చేస్తున్న తహసీల్దార్, మార్కెట్ అధికారులు

నారాయణపేట టౌన్ : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న ఏడు బినామీ దుకాణాలకు గతనెల 22న మార్కెట్ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ భారతి, ట్రేడర్ లక్ష్మణ్ తదితర సిబ్బంది తాళాలు వేయగా, దీనికి సంబంధించి మంగళవారం మధ్యాహ్నం తహసీల్దార్ పార్థసారథి, ఆర్ఐలు పంచనామా నిర్వహించారు. అనంతరం ఆయా దుకాణాల్లో ఉన్న సామగ్రిని యజమానులకు అప్పగిచ్చి సీజ్ చేశారు. మరికొందరు యజమానులు రాకపోవడంతో ఆయా దుకాణాల తాళాలను పలగొట్టి అందులో ఉన్న సామగ్రిని రికార్డు చేసుకొని వాటిని సైతం సీజ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్లు లక్ష్మణ్, భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం కోసం నారాయణపేటలో పాదయాత్ర

నారాయణపేట : వేసిన పంటలు ఎండకుండా వర్షాలు కురయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ రైతులు భజనలు చేస్తూ మంగళవారం పట్టణంలోని దేవాలయాలకు పాదయాత్రగా వెళ్లి టెంకాయలు కొట్టారు. పట్టణంలోని గొడుగేరి శ్రీహనుమాన్ దేవాలయం, సింగార్ బేస్, కుర్వ గేరి భజన మండళ్ల సభ్యులతో పాటు రైతులు పలు దేవాలయాలతో పాటు బొడ్రాయిలకు, గ్రామ శివారులోని దేవతలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో గొల్ల బాలప్ప, పొట్ట కిష్టప్ప, జుట్టు కిష్టప్ప, సంజీవ్ ప్రకాష్, జంగిటి శీను, గొడుగేరి శీను, వివిధ భజన మండళ్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లోని.. సమస్యలను పరిష్కరించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్

నారాయణపేట : గురుకుల పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ డిమాండ్ చేశారు. స్థానిక పీడీఎస్‌యూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురుకులాల్లోని సమస్యలపై సర్వే చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 300 పాత గురుకులాలు ఉండగా, కొత్త గురుకుల పాఠశాలలు 524 ప్రారంభించారన్నారు. ఇందులో పాత గురుకులాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయన్నారు. ఎంతో ఆర్భాటంగా కొత్త గురుకులాలను ప్రారంభించినా వాటికి సొంత భవనాలు కరువయ్యాయన్నారు. పాత గురుకులాల భవనాలు కూడా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. ఒక్క విద్యార్థికి రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తున్నామంటున్న ప్రభుత్వం ఆ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందడం లేదన్నారు. తరగతి గదుల్లో 30 విద్యార్థుల్లోపు ఉండగా అధిక విద్యార్థులతో పాటు ఒకే గదిలో రెండు తరగతి గదులను నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 6 వరకు గురుకులాల్లో సర్వే చేస్తామన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు బాలు, భాస్కర్, సాయికుమార్, కొండ మహేష్, సతీష్, బాల్‌రాజ్, శ్రీకాంత్ , తిరుపతి తదితరుల్లున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

నాల్గు నెలల తర్వాత మళ్లీ విధుల్లో..

- పేట మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబీద్ బాధ్యతల స్వీకరణ
- ఈ నెలాఖరుతో పదవీ విరమణ

నారాయణపేట : నాల్గు నెలల దీర్ఘకాలిక సెలవుల తర్వాత స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా సయ్యద్ అబీద్ మంగళవారం మళ్లీ బాధ్యతలు స్వీకరించారు. ఏప్రిల్ 3, 2017 నుంచి జూలై 31, 2017 వరకు నాల్గు విడతలుగా అనారోగ్యం దృష్ట్యా దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిన అబీద్ తాజాగా బాధ్యతలను స్వీకరించారు. ఈనెలాఖరుతో ఆయన పదవి విరమణ పొందనున్నారు. కాగా గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కావడంతో గతనెల 27న కొత్త కమిషనర్‌గా సురేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈయన హైదరాబాద్ జీహెచ్ఎంసీ సర్కిల్ 10బీలో సెంట్రల్ జోన్ లో సూపరిండెంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే దీర్ఘకాలిక సెలవుల తర్వాత సయ్యద్ అబీద్‌కు ప్రత్యామ్నాయంగా ఏ మున్సిపాలిటీ కేటాయించకపోవడంతో సెలవు ముగించుకొని యదావిధిగా స్థానికంగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వం నియమించిన సురేష్ రాక ప్రశ్నార్థకంగా మారింది. సురేష్ ఇక్కడికి వస్తే ప్రత్యామ్నాయంగా అబీబ్‌ను బదిలీ చేసి మరో మున్సిపాలిటీని కేటాయించాల్సి ఉండగా ఈ నెలాఖరుతోనే ఆయన పదవి విరమణ ఉండడంతో ఈనెల వరకు కొనసాగిస్తారా లేదా అనే సంశయం ఇప్పుడు నెలకొంది.



అబీద్


టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం మేమే


హాజరైన కార్యకర్తలు


క్లాక్‌టవర్(మహబూబ్‌నగర్): 'కుటుంబ పాలనతో రాష్ట్రంలో టీఆర్ఎస్ సర్కారు నిరంకుశంగా వ్యవహరిస్తోంది. కేసీఆర్ అరాచక పాలనను బీజేపీ తుదముట్టిస్తుంది. టీఆర్ఎస్‌కు తమ పార్టీనే ప్రత్యామ్నాయం. వచ్చే ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాం'అని బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు జి.కిషX రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పసుల కిష్టారెడ్డి గార్డెX్సలో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు జి.పద్మజారెడ్డి అధ్యక్షత వహించారు. కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కేంద్రంలో మోదీ పాలనతో బీజేపీ దేశ ప్రజల మనసులను గెలుచుకుందని, ఉత్తర భారత దేశంలో ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో విజయం సాధించిందని అన్నారు. దక్షిణ భారత దేశానికి ముఖద్వారం లాంటి తెలంగాణలో అధికారంలోకి వస్తామని అన్నారు. భూ కుంభ కోణాలను దారి మళ్లించేందుకే రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ విషయాన్ని తెరమీదకు తెచ్చిందని ఆరోపించారు. జాతీయ రహదారిపైన మద్యం దుకాణాలు ఉండొద్దని సుప్రీంకోర్టు తీర్పునిస్తే, దాన్ని ధిక్కరిస్తూ గల్లీగల్లీకి దుకాణాలు విస్తరిస్తున్నారన్నారు. బంగారు తెలంగాణను మద్యం తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, అయితే వాటి కోసం భూములను సేకరించే విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సక్రమంగా లేవన్నారు. నిర్వాసితులకు ఇచ్చే పరిహారంలో జిల్లాకో న్యాయం పాటిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని, కేంద్రం ఇచ్చే నిధులనే రకరకాల పేర్లతో హైజాక్ చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. కేంద్రం రైతుల కోసం సబ్సిడీపై ట్రాక్టర్లు అందిస్తుంటే, ఇక్కడ టీఆర్ఎస్ ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిందని, వారు కాంట్రాక్టర్ల వద్ద ప్రైవేట్ పనులకు అద్దెకు పెట్టి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. అసలైన రైతులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగాల కల్పన విషయంలో ఒకవైపు నోటిఫికేషన్లు వేస్తున్నామని పేర్కొంటూ, మరోవైపు కోర్టుల్లో వాటికి వ్యతిరేకంగా స్టేలు తెస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసు దమనకాండ సాగుతోందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్థం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ పుట్టకముందే బీజేపీ ఒక ఓటు రెండు రాష్ట్రాల నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తీర్మానం చేసిందని, పార్లమెంటులో కూడా సంపూర్ణ మద్దతిచ్చిందన్నారు. తెలంగాణలో గెలుపే లక్ష్యంగా మిషX -2019కి జాతీయ అధ్యక్షుడు అమిత్X షా తుదిరూపు ఇచ్చారని, సెప్టెంబర్‌లో అమిత్X షా రాష్ట్రంలో మరోసారి పర్యటిస్తారని పేర్కొన్నారు.



- పార్టీ రాష్ట్ర కోశాధికారి బి.శాంతికుమార్ మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలంతా వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు.



- నాగూరావు నామాజీ మాట్లాడుతూ పాలమూరు జిల్లాను ఎడారిగానే ఉంచేలా టీఆర్ఎస్ పాలన సాగుతోందన్నారు. జిల్లాలోని అయిదున్నర నియోజకవర్గాల్లో ఎక్కడ కూడా లక్ష ఎకరాలకు నీరిచ్చే సూచనలు లేవన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీరు తీసుకునే పథకాన్ని మార్చి శ్రీశైలం నుంచి తీసుకుంటున్నారని, పాలమూరు జిల్లాకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్నారు.



- సంపర్క్ అభియాX రాష్ట్ర చైర్మX బి.కొండయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 17ని తెలంగాణ విమోచన దినంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఇX చార్జి ప్రేమ్‌రాజ్ యాదవ్, రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, నింగిరెడ్డి, పడాకుల రాంచంద్రయ్య, పడాకుల సత్యం, బురుజు రాజేందర్‌రెడ్డి, డి.మల్లేశX , ఎగ్గని నరసింహులు, రాములు, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీనివాసులు, కృష్ణవర్ధX రెడ్డి, గడ్డం గోపాల్, మదX , భాస్కర్, కరుణాకర్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, జ్ఞాన ప్రభాకర్, తిరుపతిరెడ్డి, రామేశ్వరమ్మ, పద్మవేణమ్మ, వీరబ్రహ్మాచారి, ఆర్.శ్రీనివాసులు చెన్నారెడ్డి, ఉమేష్, రాజేశX , కిష్ట్యానాయక్, గట్టు మల్లేశX పాల్గొన్నారు.


లక్ష్యం 366.. పంపిణీ చేసింది 32

- నారాయణపేటలో నత్తనడకన గొర్రెల పంపిణీ యూనిట్లు
- కర్నాటకలో లభించని ఎర్ర జాతి జీవాలు
- అయోమయంలో కాపర్లు


నారాయణపేటలోని గొర్రెల మంద(పాత చిత్రం)

నారాయణపేట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకం మండలంలో నత్తనడకన సాగుతోంది. మండలంలోని 20 గ్రామ పంచాయతీ ల్లో 1,100 సబ్సిడీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఒక్కో యూనిట్ కింద 20 గొర్రెలు, ఒక పొటేలును ఇవ్వాల్సి ఉంది. వాటి కొనుగోలు కోసం కర్నాటక ప్రాంతంలోని రాయిచూర్, దేవదుర్గ, చంద్రబండలకు అధికారులు వెళ్లి పరిశీలించారు. అక్కడ కేవలం నల్లజాతి గొర్రెలు మాత్రమే అందుబాటులో ఉండడంతో అవి ఇక్కడి వాతావరణానికి నెగలవని, ఎర్రజాతి గొర్రెలనే తీసుకుంటామని కాపర్లు చెప్పారు. చేసేది లేక అధికారులు వెనుదిరిగారు. ఒకేసారి 20 పంచాయతీలకు గొర్రెలను ఇవ్వడం కష్టతరమైనదిగా భావించారు. ముందుగా మండలంలోని పేరపళ్ల, సింగారం, జాజాపూర్, భైరంకొండ, కోటకొండలను డిప్ ద్వారా ఎంపిక చేశారు. ఆ గ్రామాల్లో 366 యూనిట్లను అందించేందుకు నిర్ణయించారు. ఆ మేరకు కూడా గొర్రెలు లభించలేదు. పేరపళ్ల గ్రామంలో 48 యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, 32 పంపిణీ చేశారు. మరోవైపు కర్నాటక గొర్రెల కాపర్లు ఇదే అదునుగా ఒక్కో గొర్రెకు రూ.7వేల నుంచి 8.వేలకు ధర పెంచేశారు. ప్రభుత్వం రూ.5,200 మాత్రమే ధర నిర్ణయించడంతో అధికారులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. దీంతో మండలంలోని 1100 యూనిట్ల పంపిణీపై సందేహాలు నెలకొన్నాయి.

రెండు నెలలైనా ఇవ్వడం లేదు



ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ చాలా కష్టతరంగా మారింది. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో యూనిట్లు ఉన్నా యి. గొర్రెలు మాత్రం లభించడం లేదు. నల్లజాతివి ఈ వాతావరణానికి తట్టుకోవు. రెండు నెలల కిందట డిప్ తీసినా, నేటికి పంపిణీ చేయక పోవడం విడ్డూరంగా ఉంది.

- బొంబాయి బాలప్ప, లబ్ధిదారుడు, అప్పిరెడ్డిపల్లి

పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం



గొర్రెలు బాగా తగ్గిపోయాయి. కర్నాటకలో అదే పనిమీద ఉన్నాం. మండలంలోని పేరపళ్లలో 32 యూనిట్లను పంపిణీ చేశాం. గొర్రెలు దొరకితే ఎప్పటికప్పుడు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులందరికీ పంపిణీ చేస్తాం.

- శ్రీనివాస్, పశువైద్యాధికారి, నారాయణపేట.

బాల కేంద్రం ఉద్యోగుల సంఘం

రాష్ట్ర సహ కార్యదర్శిగా మహిపాల్‌రెడ్డి


మహిపాల్‌రెడ్డి

నారాయణపేట టౌన్: బాల కేంద్రం ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహ కార్యదర్శిగా పేట బాల కేంద్రం సూపరిండెంటెంట్ మహిపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని బాల భవX లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు. గాత్ర శిక్షకుడిగా పని చేస్తున్న వసంత్X ను కార్యవర్గ సభ్యుడిగా తీసుకున్నారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ సంక్షోభానికి ప్రభుత్వాలే కారణం

ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధ్యక్షుడు డా.సుదాకిరణ్

నారాయణపేట టౌన్: వ్యవసాయ రంగం సంక్షోభానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలే ప్రధాన కారణమని ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధ్యక్షుడు డా.సుదాకిరణ్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక సత్యానారాయణ చౌరస్తాలో జాతీయ రైతు న్యాయ పోరాట సమావేశాన్ని నిర్వహించారు. ఆగస్టు 28న హైదరాబాద్ ఎగ్జిబీషX మైదానంలో నిర్వహించే కిసాX న్యాయ సంఘ్ సమ్మెళనానికి డిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు సమస్యలపై బస్సు యాత్ర నిర్వహించి, జిల్లాల వారీగా రైతుల స్థితి గతులపై కన్వీనర్‌కు నివేదికను ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎంకే అబ్దుల్, రాష్ట్ర కోకన్వీనర్ నూర్ ఆహ్మద్, రుషికేశ్వర్ రాజు, సుదర్శX , భరత్X , యాదయ్య, యూనూస్, జానీ, ఆప్ పేట బాధ్యుడు రాజు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సహకార సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి

● విండో సీఈఓ ఆశన్న



గండీడ్ : సహకార సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తూ ప్రభుత్వం నుంచి రుణమాఫీ వచ్చిన నిధులను ఖాతాదారులకు సకాలంలో అందిస్తున్నామని సీఈఓ ఆశన్న అంటున్నారు. మంగళవారం ఆయన స్థానికంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

సంఘంలోని సభ్యులకు నాల్గో విడత కింద ఎన్ని కోట్ల రుణమాఫీ అయ్యింది..?

సంఘంలో మొత్తం 5,564 మంది సభ్యులకు గాను నాల్గో విడత కింద రూ. 2కోట్ల89లక్షల రుణమాఫీ అయ్యింది.

రుణాలందించే సమయంలో కొంత వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి..

నిధులను అందించే సమయంలో మేము గాని, మా సిబ్బంది గాని ఎలాంటి డబ్బులు వసూలు చేయడం లేదు. వసూలు చేస్తున్నారనేది అవాస్తవం.

మీ సంఘం నుంచి కొత్త వారికి రుణాలందించడం లేదు కదా.. ఎందుకు..?

ప్రస్తుతం బడ్జెట్ లేక కొత్త వారికి రుణాలు అందించడం లేదు. మా కార్యాలయం నుంచి కొత్త వారికి రుణాలు కావాలని ప్రతిపాదనలు అందించాం. విడుదల అయిన వెంటనే అందిస్తాం.

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్ శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్ష

హన్వాడ : ఎస్సీవర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తు ఎమ్మార్పిఎస్ నాయకులు చేపట్టిన దీక్షలు మంగళవారం రెండవ రోజు చేరింది. వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టే వరకు దీక్షలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బొక్కి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురికి రిమాండ్ : డీఎస్పీ



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ భాస్కర్

హన్వాడ : గొర్రెల పథకాన్ని దుర్వినియోగం చేసిన 7మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ భాస్కర్ వెల్లడించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ భాస్కర్, రూరల్ సీఐ రామకృష్ణలు వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పథకాన్ని అమలు చేస్తుంటే కిష్టంపల్లి గ్రామానికి చెందిన ఐదు మంది ఈనెల 25న కర్ణాటక రాష్ట్రంలో పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి గొర్రెలు కొనుగోలు చేశారు. 16 మందికి గొర్రెలు మంజూరు కాగా అందులో ఐదు మంది టి.చెన్నయ్య, చెన్నయ్య, రఘు, నారాయణ, రమేష్‌లతో పాటు భీమయ్య, చెన్నయ్యలు కలిసి కొనుగోలు చేసిన గొర్రెలను కర్ణాటకలోనే తిరిగి అమ్మేశారు. ఈ విషయం తెలిసిన గ్రామస్థులు పశు సంవర్ధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో గ్రామంలో పరిశీలించి దుర్వినియోగం అయిందని వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేసి గొర్రెలు అమ్మిన ఐదు మంది, వారికి సహకరించిన మరో ఇద్దరిపై 420, 406 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ. 4,82,500లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎస్సై రాజేశ్వర్‌గౌడ్ తదితరులున్నారు.



స్వచ్ఛతే వారి ధ్యేయం

ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. ఇది అందరికీ తెలిసిన విషయమే.. చాలామంది దీన్ని పాటించకపోయినా హన్వాడ మండలం తిరుమలగిరి గ్రామస్థులు మాత్రం అక్షరాల ఆచరిస్తున్నారు.. ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు..

- 2013-15 మధ్య రెండేళ్ల పాటు ప్రతి ఆదివారం స్వచ్ఛ భారత్
- మూడు నెలల క్రితం నుంచి మళ్లీ ప్రారంభం
- అందరికీ ఆదర్శంగా తిరుమలగిరి గ్రామస్థులు

తిరుమలగిరి (హన్వాడ) : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ భారత్ ద్వారా అవార్డు అందుకోవాలని ఆ ఊరి ప్రజలు ముందుకు సాగుతున్నారు. 2013-15 మధ్య రెండేళ్లు ప్రతి అదివారం గ్రామస్థులంతా కలిసి శ్రమదానం చేసి పరిసరాలు శుభ్రం చేశారు. ఆ తర్వాత కొన్నాళ్లు వదిలేసినా మళ్లీ మూడు నెలల నుంచి ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా హరితహారంలో భాగంగా మొక్కలు నాటేలా సర్పంచు ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేసి ఇప్పటికే కొన్ని నాటారు. వంద శాతం మరుగుదొడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఇప్పటికీ 80శాతం పూర్తి చేశారు. ఇంకుడుగుంతల నిర్మాణాన్ని కూడా 60శాతం పూర్తి చేసినట్లు సర్పంచ్ , అధికారులు తెలిపారు. ఆదర్శవంతమైన ఈ గ్రామాన్ని హన్వాడతో పాటు ఇతర మండలాల నుంచి ఎంతో మంది సందర్శిస్తున్నారు. అధికారులు సహకరిస్తే గ్రామ అభివృద్ధిలో మరింత ముందుకు సాగుతామని తిరుమలగిరి వాసులు అభిప్రాయపడుతున్నారు.

గ్రామం పరిశుభ్రంగా ఉండాలనే..



గ్రామాన్ని స్వచ్ఛతగా ఉంచాలని పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమవుతోంది. మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు వందశాతం పూర్తి చేయడమే మా తదుపరి లక్ష్యం. అధికారులు కూడా సహకరించాలి.

● బాలకిష్టయ్య, తిరుమలగిరి సర్పంచ్

మండలంలోనే ఆదర్శంగా ఉండాలని..



మా గ్రామం మండలంలోనే ఆదర్శంగా ఉండాలని స్వచ్ఛభారత్ లో పాల్గొంటున్నా. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. సహకారం అందించే వారుంటే మరిన్ని కార్యక్రమాలు చేస్తాం.

● నారాయణ, గ్రామస్థుడు

గ్రామానికి జిల్లా స్థాయిలో పేరు తెస్తాం..



స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా తయారు చేసి జిల్లా స్థాయిలో పేరు వచ్చేలా పని చేస్తాం. గ్రామస్థులందరి సహకారంతో స్వచ్ఛభారత్‌ను ప్రతి ఆదివారం కొనసాగిస్తున్నాం.

● వెంకటయ్య, గ్రామస్థుడు

భవిష్యత్ తరానికి చెట్లు ఎంతో అవసరం

- హరితహారంలో అందరు భాగస్వాములవ్వాలి
- టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి

గండీడ్ : బంగారు తెలంగాణ సాధనకు హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని, మనం నాటిన మొక్కలను పెద్దగా చేసే బాధ్యతను కూడా తీసుకుంటే అవి భవిష్యత్ తరానికి ఎంతో ఉపయోగపడుతాయని టీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని విశ్వభారతి కళాశాల ఆవరణలో మంగళవారం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమం ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అలాగే సభ్యత్వ నమోదు వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్లలో లేని అభివృద్ధి మూడు సంవత్సరాల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారన్నారు. ఆయన కృషితో బంగారు తెలంగాణకు బాటలు పడుతున్నాయన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కోసమే పాటుపడుతున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కనే బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. విద్యాభివృద్ధికి వేల కోట్లను వెచ్చించి గురుకులాలు, కేజీ టూ పీజీ, సన్న బియ్యం, ఉచిత పుస్తకాలు వంటివి అందిస్తున్న ఘనత ఒక్క కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. త్వరలో గిరిజన తండాల కోసం కొన్ని వేల కోట్లను కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నామన్నారు. వచ్చే ఏడాదికల్లా మిషన్ భగీరథ పనులు పూర్తై గ్రామాల్లోని ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తాన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు చేపట్టే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు పలకాలన్నారు. అనంతరం జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చంద్రకళ అనే విద్యార్థికి సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన రూ.6లక్షల చెక్కును అందించారు. కార్యక్రమంలో హరీశ్వర్‌రెడ్డి తనయుడు కొప్పుల అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ లక్ష్మీవెంకట్, సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పరిగి మార్కెట్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, కార్యదర్శి ఎండీ సాబేర్, టీఆర్ఎస్ ఎస్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంట్యానాయక్, వెంకటయ్య, ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, మంజుల, సర్పంచ్ గోపాల్, సహకార సంఘం డైరెక్టర్లు రాజుగౌడ్, రాజిరెడ్డి, రాంరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, ఖాదర్, గోవర్ధన్ రెడ్డి, అశోక్‌గౌడ్, సత్యయ్య, యూత్ అధ్యక్షుడు జె.కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న హరీశ్వర్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

గుండె పోటుతో వ్యక్తి మృతి

హన్వాడ : మండల కేంద్రానికి చెందిన కటికె పెద్ద బాలాజీ(65) మంగళవారం గుండె పోటుతో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడున్న సిబ్బంది కూడా అతన్ని పట్టించుకోకపోవడంతో నేలపై కుప్పకూలిపోయాడు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతోనే బాలాజీ చనిపోయాడని బంధువులు ఆరోపించారు.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

కలెక్టరేట్, మహబూబ్‌నగర్ : కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయి అవార్డు అయినప్పటికీ డబ్బులు ఇవ్వలేదని సంబంధిత అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టుల కింద, పాలమూరు-రంగారెడ్డి రిజర్వాయర్ల కింద రైల్వే ట్రాక్ నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ, పేమెంట్‌లు, అవార్డుల జారీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి వచ్చేవారం సమావేశంలో ప్రగతి చూపాలన్నారు. కార్యక్రమంలో పేట సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య, స్పెషల్ డిప్యూటీ యూనిట్ కలెక్టర్ ఆనంద్‌కుమార్, ఆర్‌బీఎల్ ఈఈ భూపాల్‌రెడ్డి, మక్తల్ ఏఈఈ రాంప్రసాద్, స్పెషల్ డిప్యూటీ యూనిట్-2 కలెక్టర్ లచ్చిరాం, ఆర్డీఓ లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

రెవెన్యూ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

- గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్

వనపర్తి వ్యవసాయం: రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే జనాభాకు అనుగుణంగా భర్తీ చేయాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొత్త జిల్లాలు ఏర్పాటైన తరువాత ఆర్డర్ టూ సర్వ్ ఉత్తర్వులు ఇచ్చారు. వాటిని రద్దు పరుస్తూ కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఎవరి జిల్లాల ఉద్యోగులను ఆయా జిల్లాలకు కేటాయించాలని పేర్కొన్నారు. ఆయా జిల్లాల్లో పనిచేసే వీఆర్‌వోలకు పదోన్నతుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, రెవెన్యూ ఉద్యోగులపై భౌతిక దాడులను నివారించాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని తెలిపారు. ఇంచార్జి అలవెన్సు, స్టేషనరి ఖర్చులు ఇవ్వాలని, 11వ పీఆర్‌సీ కమిటీని బదిలీలు చేపట్టాలని పేర్కొన్నారు. సమగ్ర భూ సర్వే చేసి రెవెన్యూ రికార్డులను ఆధునీకరిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

- గద్వాల జిల్లా విద్యాధికారి వేణుగోపాల్

ధరూర్: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని జిల్లా విద్యాధికారి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ధరూర్ మండలంలోని పార్చర్ల గ్రామంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీల వారిగా 40వేల మొక్కలు నాటాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని తెలిపారు. చెట్లను నాటితే పర్యావరణాన్ని కాపాడవచ్చని ఆయన తెలిపారు. కార్బన్ డైఆక్సైడ్ వల్ల గ్రామీణ ప్రాంతాలు కూడా కాలుష్యంతో నిండిపోయాయని వాటిని దృష్టిలో ఉంచుకుని చెట్లను పెంచడం ద్వారా మానవాళికి సరైన ఆక్సిజన్ లభిస్తుందని వాటిని దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతు తమ పొలాల వద్ద చెట్లను నాటాలని తెలిపారు. చెట్లను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ తహసీల్దార్ సమద్, ఎంపీడీఓ నర్సింహానాయుడు, ఎంఈవో సురేష్, స్థానిక సర్పంచు సత్యన్న, పాఠశాల ఉపాధ్యాయుడు చక్రధర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

గంగారం (బిజినేపల్లి): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని గంగారం గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగి గుంటి రామాంజనేయులు(37) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామాంజనేయులు హైదరాబాద్‌లో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. ఇటీవల పిల్లల చదువుల కోసం నాగర్‌కర్నూల్ పట్టణానికి మకాం మార్చాడు. తాగుడుకు బానిసైన రామాంజనేయులు కుటుంబ పోషణకు అప్పులు చేశాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక మంగళవారం ఉదయం స్వస్థలమైన గంగారం గ్రామం వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించగా రామాంజనేయులు మృత్యువాత పడ్డాడు. ఈ విషయంపై భార్య చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఓ కుమారుడు ఉన్నారు.

26 గొర్రె పిల్లల మృతి

పాన్‌గల్: మండలంలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్యకు సంబంధించిన 26 గొర్రె పిల్లలకు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు గొర్రెల కాపరి తెలిపాడు. ఆయన తెలిపిన వివరాల మేరకు సోమవారం రాత్రి గొర్రె పిల్లలను జల్ల కింద కప్పి మూసి ఉంచడంతో శ్వాస ఆడక మృతి చెందినట్లు చెందాయి. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు రూ. 70వేలు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని
రోడ్డెక్కిన కస్తూర్బా విద్యార్థులు

- అల్పాహారం చేయకుండా నిరసన
- తాగడానికి నీళ్లు లేవని విద్యార్థుల ఆవేదన
- విద్యాశాఖాధికారుల హామీతో ఆందోళన విరమణ

అచ్చంపేట అర్బన్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని నడింపల్లి గ్రామంలో కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం 185 మంది ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అల్పాహారం చేయకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన, ధర్నా నిర్వహించారు. పాఠశాలలు ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు పాఠశాలలో తాగు నీరు, స్నానాలకు నీళ్ళులేక, విద్యార్థినులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికి మూడు వారాల నుంచి తలస్నానాలు చేయలేదని ఒక మగ్గుతో మొహం కడుక్కునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో వండే భోజనం, కూరగాయలు సక్రమంగా లేకపోవడంతో భోజనం ఇష్టంగా తినలేకపోతున్నామని విద్యార్థులు వాపోయారు. పాఠశాలలో 14 మంది ఉపాధ్యాయులు అవసరముండగా 12 మంది మాత్రమే ఉన్నారని మాథ్స్, బయోలజీ సబ్జెక్టుల్లో టీచర్లు లేక సిలబస్ పూర్తి కావడం లేదన్నారు. గత ఏడాది రోజుకు రెండు ట్యాంకర్లు వస్తేనే సరిపో లేదని, ఈ ఏడాది ఒకే ట్యాంకర్ నీళ్లు వస్తుండడంతో అవి ఏ మూలకు సరిపోవడం లేదన్నారు. విద్యార్థులు రోడ్డుపై బైఠాయించడంతో స్థానిక ఎంఈఓ కు జిల్లా విద్యాధికారులకు పాఠశాల ఎస్‌ఓ కుసుమ సమాచారం అందించా రు. వారి సమాచారం మేరకు ఉన్నతాధికారులు స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. కలెక్టర్ వెంటనే స్థానిక ఆర్డీఓ అమరేందర్, తహసీల్దార్ పాండునాయక్‌కు సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడంతో వారు వెళ్లి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. మీకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు. తాత్కాలికంగా రెండు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలోనే శాశ్వత నీటి సౌకర్యం కోసం బోరును తవ్విస్తామని హామీ ఇచ్చారు. ఎస్సై అనుదీప్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి భద్రత చర్యలు చేపట్టారు.



రోడ్డుపై బైఠాయించిన విద్యార్థినులు

బీడీ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

- రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి
- జీఎస్‌టీ నుంచి బీడీ పరిశ్రమలను మినహాయించాలి
- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం

అమరచింత: బీడీ పరిశ్రమలపై జీఎస్‌టీ పన్ను విధించి బీడీ పరిశ్రమలను మరింత నిర్వీర్యం చేస్తూ దేశవ్యాప్తంగా కోటి 20 లక్షల మంది కార్మికుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతుందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని మార్కు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇది వరకు పురెగుర్తు 85 ముద్రించి బీడీ పరిశ్రమలను ఇబ్బందులకు గురి చేసి ప్రస్తుతం గొంతు క్యాన్సర్‌బొమ్మను ముద్రించి మరింత అబాసుపాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని కాలుష్య నివారణ దేశంగా మారుస్తానని లక్ష్యం పెట్టుకోవడం సరైందే అయినా దేశంలో కోటి 20 లక్షల కార్మికులు రోడ్డుపై పడే పరిస్థితి వస్తుంది. ముందుగా బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ఆపై తన లక్ష్యాన్ని పూర్తి చేయాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కేసీఆర్ మాయమాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులపై విధిస్తున్న ఆంక్షలకు అనుకూలంగా తెలాడిస్తూ రాష్ట్రంలోని 7 లక్షల మంది కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చినా రాష్ట్రం వత్తాసు పలుకడం సరైందికాదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అటు దే శంలో ఇటు రాష్ట్రంలో కార్మిక వ్యతిరేఖ పాలన సాగిస్తున్న ప్రభుత్వాల విధానాలను తిప్పి కొట్టే విధంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి ఐక్య కార్యచరణ రూపొందించి గ్రామ మండల, జిల్లా స్థాయి ప్రభుత్వం కార్యాలయాల్లో ధర్నాలు నిర్వహించి సెప్టెంబర్ 6న వామపక్ష కార్మిక సంఘాలు ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ, సీఐటీ యూ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్‌లో జీఎస్‌టీ బిల్లుకు వ్యతిరేఖంగా నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు రాజు, చింతలయ్య, మండల నాయకులు ప్రేమరత్నం, సామేలు, మస్తామని, భక్తి సత్యన్న తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యం

'ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలి'

కందనూలు: ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న బోధనా, బోధనేతర సిబ్బందికి కనీసం 18వేలు వేతనం ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం డిఈఓ మధుసూదన్ నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ప్రైవేటు విద్యావ్యవస్థలో విద్యార్థుల తల్లిదండ్రులతో అధిక ఫీజులు వసూలు చేస్తు బోధనా సిబ్బందికి కనీస వేతనం ఇవ్వకుండా తీవ్ర శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి తల్లి దండ్రుల నుంచి వేలది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాలలో పనిచేసే సిబ్బందికి మాత్రం అరకొర వేతనాలిస్తూ తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం సంస్థకు వచ్చిన ఆదాయంలో కనీసం 50శాతం వేతనాల కోసం కేటాయించాల్సి ఉండగా ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలో అలాంటి నిబంధనలు పాటించడం లేదన్నారు. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను, సిబ్బందిని ఇక్కట్ల పాలు చేస్తున్నా రన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో కనీస వేతనం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా నాయకులు శివరాములు, శ్రీను, మండల నాయకులు శివశంకర్, శివ, కుర్మయ్య, సుభాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

గుప్త నిధుల తవ్వకాల కలకలం

వెల్దండ: మండల కేంద్రం సమీపంలోని కొండకత్య కుంట వద్ద ఓ వ్యవసాయ పొలంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు గుప్తనిధుల కోసం తవ్విన ఆనవాళ్లు బయటపడ్డాయి. గ్రామ సమీపంలోని జంగయ్య అనే రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో జేసీబీ యంత్రాలతో గుప్త నిధుల కోసం తవ్వి భూమిలో ఉన్న రాళ్లను తొలగించారు. కాగా గోతి చుట్టూ నాలుగు వైపులా నిమ్మకాయలు పెట్టి పూజలు చేసినట్లు కనిపించడంతో సమీప పొలాల రైతుల ద్వారా సమాచారం బయటకు పొక్కింది. దీంతో జనం గోతిని చూసేందుకు బారులు తీరారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపడతామన్నారు.



గుప్త నిధుల కోసం తవ్విన గొయ్యి

ఆంధ్రజ్యోతి
5
జడ్చర్ల
మహబూబ్‌నగర్ ♦ బుధవారం 2 ఆగస్టు 2017
జడ్చర్ల । నవాబ్‌పేట । బాలానగర్ । రాజాపూర్ । మిడ్జిల్

నియోజకవర్గంలోని రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు


జడ్చర్ల	: 9849038660	నవాబ్‌పేట	: 9502441223
మిడ్జిల్	: 9441365269	బాలానగర్	: 9948900509

ఆంధ్రజ్యోతి దినపత్రిక కోసం : 9494828556

● ఇంటర్వ్యూ

పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

● పశువైద్యాధికారి రఘురాంకుమార్



మిడ్జిల్ : గ్రామాల్లోని పాడిపరిశ్రమ అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని మండల పశువైద్యాధికారి రఘురాంకుమార్ తెలిపారు. ఎప్పటికప్పుడు పాడిగేదేలకు వైద్య పరీక్షలు చేస్తూ మందులను అందిస్తున్నామని, అదేవిధంగా సీజన్ లో గొర్రెలు వ్యాధుల బారిన పడకుండా పెంపకందారులకు సలహాలు అందిస్తున్నామని మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను వివరించారు.

ఇప్పటివరకు సబ్సిడీ గొర్రెలకు ఎన్ని దరకాస్తులు అందాయి.?

మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు గాను ఇప్పటివరకు 814 దరఖాస్తులు అందాయి. మొదటి విడతలో లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసిన వారికి గొర్రెలను అందిస్తాం.

ఇప్పటివరకు ఎన్ని యూనిట్ల గొర్రెలను అందించారు.?

140 యూనిట్ల గొర్రెలను అందించాం. డీడీలు కట్టిన వారికి సబ్సిడీ గొర్రెలను అందజేస్తున్నాం.

ఇప్పటివరకు ఎన్ని యూనిట్లకు డీడీలు కట్టారు.?

200 యూనిట్లకు డీడీలు కట్టారు. డీడీలు కట్టినవారందరికి గొర్రెలను ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. కర్ణాటక రాష్ట్రం లింగసూర్ తాలుకా నుంచి లబ్ధిదారులు నచ్చిన గొర్రెలను వారికి ఇప్పిస్తున్నాం.

సీజన్‌లో వచ్చే వ్యాధులకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.?

గొర్రెలకు వచ్చే వ్యాధుల గురించి ఎప్పటికప్పుడు కాపరులకు తెలియపరుస్తున్నాం. రోగాల బారిన పడిన గొర్రెలకు ఎప్పటికప్పుడు చికిత్సలు చేస్తున్నాం.

విద్యారంగంపై చిన్నచూపు తగదు

- ఏబీవీపీ జిల్లా కోకన్వీనర్ శ్రీనాథ్
- సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నపం
- తహసీల్దార్ కార్యాలయం ముందు పరిషత్ విద్యార్థుల ధర్నా

జడ్చర్ల: విద్యారంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఏబీవీపీ జిల్లా కోకన్వీనర్ శ్రీనాథ్ ఆరోపించారు. అవినీతివైపు టీఆర్ఎస్ ప్రభుత్వం అనే నినాదంతో ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామంటూ ప్రకటనలు చేసి, అధికారంలోకి వచ్చిన అనంతరం హామీలను వదిలేశారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం గిర్దావర్ గౌస్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏబీవీపీ భాగ్‌కన్వీనర్ సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవాబ్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు



జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

నవాబ్‌పేటలో : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిషత్ జిల్లా సంఘటన కార్యదర్శి అనిల్ మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. టీఎస్‌పీఎస్సీ పాలకులు రాజకీయాలు చేస్తు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, వెంటనే టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలన్నారు. ఈనెల 9న విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు.

రాజాపూర్‌లో : రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏబీవీపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బాల్‌రాజ్, ఆనంద్, శ్రీహరి, కార్తీక్, హరికృష్ణ, మహిపాల్ తదితరులు ఉన్నారు.

దొంగ పోలీస్‌పై ఆరా..

నవాబ్‌పేట: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసి తీరా చేతులెత్తేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం 'దొంగ పోలీస్' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై మండలంలో కలకలం రేగింది. ఎవరా యువకుడు అంటు పలువురు చర్చించుకున్నారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఎస్సై ప్రవీణ్‌కుమార్ రహస్య విచారణ చేపట్టారు. మండలంలో ఇంకెక్కడైనా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయా.. ఇంకా ఎవరైనా మోసపోయారా అంటూ పోలీసులు గ్రామాలకు వెళ్లి ఆరా తీస్తున్నారు. అయితే, పోలీసులకు బాధితులు అందించిన ధ్రువపత్రాలు ఎక్కడివి అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



వెంకటరమణ:	దండుపాళ్యం
దేవి :	గౌతమ్‌నంద
రాఘవేంద్ర :	వాసుకి
శ్రీనివాస :	ఫిదా

నేడు పెద్దగుట్టపైకి మంత్రి లక్ష్మారెడ్డి రాక

జడ్చర్ల: బాదేపల్లి పట్టణంలోని పాతబజారు సమీపంలోని రంగనాయకస్వామి(పెద్దగుట్ట)పై వెలిసిన రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి హాజరు కానున్నారని ఆలయ సేవా ట్రస్ట్ చైర్మన్ రవితేజ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు దేవాలయంలో మంత్రి పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

'వారంలోగా 344 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మిస్తాం'

జడ్చర్ల: బాదేపల్లి నగరపంచాయతీ పరిధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీలోగా నిర్మించాల్సిన 344 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి ఇస్తామని భవన నిర్మాణ సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, అనిల్‌లు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కమిషనర్‌కు హామీ ఇచ్చారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంఘం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

టీఆర్ఎస్‌వీలో విద్యార్థుల చేరిక

బాలానగర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం టీఆర్ఎస్‌వీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు టీఆర్ఎస్‌వీలో సభ్యత్వం స్వీకరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు నవీన్ చంద్ర, నియోజకవర్గ ఇన్ చార్జి బాలు ముదిరాజ్, నాయకులు షోహైల్, తాహెర్, రవి, నిసార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఒండ్రుమట్టి తరలింపును నిలిపివేయించాలంటూ తహసీల్దార్‌కు వినతి



జడ్చర్లలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న పోలేపల్లి గ్రామస్థులు

జడ్చర్ల: మండలంలోని పోలేపల్లి గ్రామ పంచాయతీలోని రంగనాయకుల చెరువులో నుంచి ఒండ్రుమట్టి తరలింపును నిలిపివేయించాలంటూ పోలేపల్లి గ్రామ రైతులు, యువజన సంఘాల సభ్యులు మంగళవారం తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. సర్వే నెంబరు 913లో 65ఎకరాల 19గుంటల ప్రభుత్వ భూమి చెరువులో ఉందని, ఈ చెరువులో నుంచి ఒండ్రుమట్టిని తరలిస్తే, నీరు నిల్వ ఉండదని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కృష్ణయ్య, భగవంత్‌గౌడ్, జబ్బార్, ఛత్రపతి శివాజీ ఆరెకటిక, భగత్‌సింగ్ యువజన సంఘాల సభ్యులు యాదయ్య, బాసునాయక్, సద్దాం, కేశవచారి, నాగోజీ తదితరులున్నారు.

చట్టంపై విమర్శలా.?

- నేరెళ్ల అల్లర్లపై ప్రతిపక్షాల అనవసర రాద్ధాంతం
- విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు



మాట్లాడుతున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు

జడ్చర్ల: అరాచకాలు, అన్యాయం, అల్లర్లు జరిగిన సందర్భంలో చట్టం తన పని తాను చేస్తుందని, అదేవిధంగా సిరిసిల్ల జిల్లా తంగెళ్లపల్లి మండలం నేరెళ్లలో సైతం చట్టం అదే పనిచేసిందని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొం గళిజంగయ్య, కోడ్గల్‌యాదయ్యలు అన్నారు. మంత్రి లక్ష్మారెడ్డి గృహంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శాసనసభలో చట్టాలను తయారుచేసిన శాసనసభ్యులే.. తనపనితాను చేసుకుంటూపోతున్న చట్టంపై విమర్శలు చేయడం సరైందికాదన్నారు. నేరెళ్లలో అనుకోకుండా జరిగిన సంఘటనపై గ్రామస్థులంతా ఇసుకను తరలిస్తున్న లారీలపై దాడులకు పాల్పడ్డారని, ఈ ఘటనలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చట్టం తనపని తానుచేసిందన్నారు. ఈ అంశంలో మీరాకుమారిని నేరెళ్లకు తీసుకురావడం, ఆ సంఘటనను అనవసరంగా రాద్ధాంతం చేయడం ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. సమావేశంలో ఎంపీపీ లక్ష్మీ, జడ్పీటీసీ జయప్రద, వార్డు సభ్యులు యాదయ్య, నాయకులు భీంరాజ్, కొండల్ తదితరులున్నారు.

ఆశ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

● వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి

నవాబ్‌పేట: గ్రామాల్లో ఆశ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి అంటువ్యాధులను నివారించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఈనెల 17 నుంచి ప్రారంభం కానున్న రుబెల్లాపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాఘవేందర్, మనోహర్, శ్రీనివాసులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నివేదికలు సకాలంలో సమర్పించాలి

● ఎంఈఓ మంజులాదేవి

జడ్చర్ల : ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా చూడాలని, అలాగే సకాలంలో నివేదికలను అందించాలని ఎంఈఓ మంజులాదేవి సూచించారు. ఎమ్మార్సీ వద్ద మంగళవారం హెచ్ఎంలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 3ఆర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, 10వ తేదీన డివార్మింగ్‌డే జరపాలని, 17నుంచి తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, మధ్యాహ్న భోజన నివేదికలను విధిగా అందించాలని, హరితహారం గ్రీన్ బ్రిగేడ్ వివరాలను తెలియజేయాలని సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉద్యోగులు

నారాయణపేట టౌన్ : స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డిని ట్రాన్స్‌కో డీఈ, ఉద్యోగులు మంగళవారం కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌కోలో తాత్కాలికంగా పని చేస్తున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా నియమించడంతో వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ట్రాన్స్‌కో ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డుపై దుమ్ముతో ఇబ్బందులు

నారాయణపేట టౌన్ : పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా నుంచి వీర సావర్కర్ చౌరస్తా వరకు రోడ్డుపై ఉన్న దుమ్ము వల్ల ఇబ్బందులున్నాయని, తాత్కాలిక మరమ్మతులు చేయాలని వ్యాపారులు మంగళవారం సబ్ కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఆర్అండ్‌బీ ఈఈని కలిసి మరో వినతిపత్రం అందించారు.

ఆపరేషన్ థియేటర్‌కు స్థల పరిశీలన

మరికల్ : స్థానిక పీహెచ్ సీలో ఆపరేషన్ థియేటర్‌ను నిర్మించేందుకు గాను డీఎంహెచ్ఓ హరిశ్చందర్‌రావు మంగళవారం స్థలాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. నాల్గు మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న మరికల్‌లో ఆపరేషన్ థియేటర్ అవసరమని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈనెల 17నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికి రుబెల్లా వ్యాక్సిన్ వేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డా.హరినాథ్, ఆయూబ్‌ఖాన్ , బస్వరాజ్, ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి కంచె ఏర్పాటు

మరికల్ : మండల కేంద్రం శివారులోని సర్వే నంబర్1లో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాగా తహసీల్దార్ చంద్రశేఖర్ మంగళవారం ఆ స్థలంలో కంచెను ఏర్పాటు చేయించారు. ఈ భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తుండడంతో కంచె వేశామన్నారు.

'ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి'

మరికల్ : ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ మండల కన్వీనర్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ , రమేష్, నరేష్, జానకీరాములు, మోహన్ ఉన్నారు.

కిష్టాపూర్‌లో రెవెన్యూ గ్రామ సభ

ధన్వాడ : మండలంలోని కిష్టాపూర్‌లో మంగళవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మధుసూదన్ మాట్లాడుతూ రైతు సమగ్ర సర్వేలో ఇంతవరకు పేర్లు నమోదు చేయించుకోని రైతులు రెవెన్యూ, వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎరుకలి లక్ష్మి, వీఆర్వోలు బాలస్వామి, హన్మంతు, నాయకులు వెంకట్‌రెడ్డి, గండి బాల్‌రాజ్, రంగారెడ్డి, ఖాజామియా, బాలప్ప, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గోటూర్‌లో విద్యార్థులకు రేడియో పాఠాలు

ధన్వాడ : మండలంలోని గోటూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్సెస్సీ విద్యార్థులకు భౌతికశాస్త్రంపై రేడియో పాఠం వినిపించారు. కార్యక్రమంలో హెచ్ ఎం పురుషోత్తం, వెంకటయ్య తదితరులున్నారు.

హాస్టల్ సమస్యలపై ఏబీవీపీ ధర్నా

ధన్వాడ : స్థానిక ఎస్సీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఏబీవీపీ సారథ్యంలో విద్యార్థులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి డీటీ రాజారమణారావుకు వినతిపత్రమందించారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, కురుమూర్తి, సతీష్‌గౌడ్, రవికుమార్, బాల్‌రాజ్, నరేందర్ తదితరులున్నారు.

జేడీఏ ఆకస్మిక తనిఖీ

ధన్వాడ : వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సుచరిత మంగళవారం స్థానిక కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రైతులు సాగు చేసిన ఆముదం పంటను పరిశీలించారు. పంటకు లద్దెపురుగు ఆశించినట్లు గుర్తించి వీటి నివారణకు అవసరమైన సూచనలను అందించారు. ఆమె వెంట ఏఓ ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

ధన్వాడ : స్థానిక బాలుర పాఠశాల వద్ద సోమవారం సాయంత్రం బైక్ ఢీకొని మోడల్ పాఠశాల 6వ తరగతి విద్యార్థి కుర్వ శ్రీకాంత్ (11) కుడికాలు విరిగింది. కంసాన్ పల్లికి చెందిన శ్రీకాంత్ చెప్పులు తీసుకొని రోడ్డు దాటుతుండగా ఆకస్మాత్తుగా ముందు నుంచి వచ్చిన బైక్ అతన్ని ఢీకొట్టింది. చికిత్స నిమిత్తం అదేరోజు రాత్రి జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు ఆ విద్యార్థికి సిమెంట్ పట్టీ వేశారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పార్థసారథి

ధన్వాడ : మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా నారాయణపేటలో విధులు నిర్వహిస్తున్న పార్థసారథిని నియమిస్తూ ఉన్నత అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయాలి'

ధన్వాడ : మండలంలోని గోటూర్‌లో నిర్మించిన 33/11కేవీ సబ్ స్టేషన్ నుంచి గ్రామం వరకు ప్రత్యేక ఫీడర్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ ఈడ్గి బాలకిష్టమ్మ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.

'ఇళ్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నారాయణపేట : మద్దూర్ మండలం నందిపాడ్ గ్రామ సర్వే నంబర్ 157లోని 2 ఎకరాల 18 గుంటల భూమిలో ఏళ్లుగా నివాసముంటున్న దళితుల గుడిసెలను ఎక్స్‌కవేటర్ల ద్వారా తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ నాయకులు మంగళవారం డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. డీఎస్పీని కలిసిన వారిలో బాలప్ప, ఈశ్వరమ్మ, మొగులయ్య, హన్మంతు, ఆశప్ప, రమేష్, సావిత్రమ్మ, కృష్ణమూర్తి, బాల్‌రాజ్ తదితరులున్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- నారాయణపేట, మరికల్ మండలాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నారాయణపేట రూరల్ : రైతుల సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో రేయిన్‌ఫెడ్ అగ్రికల్చర్‌లో భాగంగా లబ్ధిదారులకు మోటార్ల పంపిణీ కార్యక్రమానికి మంగళవారం ఆయన హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోనే ప్రత్యేకంగా అప్పిరెడ్డిపల్లికి రూ.కోటి వ్యయంతో రేయిన్‌ఫెడ్ అగ్రికల్చర్ పథకం వర్తింపజేశామన్నారు. వచ్చే ఏడాది నుంచి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయనున్నామని, ఇంటింటికి తాగునీరు అందించనున్నట్లు తెలిపారు.

- అప్పిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఈజీఎస్ కింద మంజూరైన రూ.2లక్షల నిధులతో నిర్మించే వంటగదికి ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి భూమిపూజ చేశారు.
- హరితహారంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి గుంత పూడ్చడానికి మట్టి లేకపోవడంతో ఎఫ్ఏ కాశీనాథ్‌పై ఎమ్మెల్యే అసహనం వ్యక్తంచేశారు.
- అప్పిరెడ్డిపల్లిలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, ఎంపీపీ మణెమ్మ, నాయకులు వేపూరి రాములు, గవినోళ్ల విశ్వనాథ్, లక్ష్మినర్సింహారెడ్డి, బోయిన్‌పల్లిరాజు, లక్ష్మారెడ్డి, కె.చెన్నారెడ్డి, భాస్కర్, ప్రశాంత్, ఎంపీడీఓ వెంకటయ్య, ఎంఈఓ రాములు, ఏడీఏ సక్రూనాయక్, ఏఓ మున్నా, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ మంజూరు చేయాలని వినతి

అప్పిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ మంజూరు చేయించాలని ఎంపీపీ దానపోళ్ల మణెమ్మ కోరారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డితో ఆమె ఈ విషయంపై విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ కలెక్టర్‌తో మాట్లాడి దీనికి సంబంధించి నిధులు మంజూరు చేయించేలా తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.

కస్తూర్బా పాఠశాల ప్రారంభం..

మరికల్ : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి, సబ్ కలెక్టర్ కృష్ణాదిత్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ లో మరికల్ మండలం అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు. పాఠశాలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు.

పీహెచ్ సీలో ప్రసూతి గది..

మరికల్ పీహెచ్ సీలో ప్రసూతి గదిని ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ హరిశ్చందర్‌రావులు మంగళవారం ప్రారంభించారు. అనంతరం వేతనాలు పెంచాలని ఏఎన్ఎంలు ఎమ్మెల్యేను కోరగా, ఆయన స్పందిస్తూ వేతనాలు పెంచేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ, జడ్పీటీసీ కవిత, ఎంపీటీసీ సౌభాగ్యలక్ష్మి, వీరన్న, సర్పంచ్ లక్ష్మి, పేట మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, రామస్వామి, బుచ్చప్ప, ముకుందారెడ్డి, రాములు, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేటను నంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం

నారాయణపేట టౌన్ : పేటను నంబర్ 1గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో బీజే వైఎం నుంచి టీఆర్ఎస్‌లో పలువురు కలిశారు. వారినుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ మార్పులు చేయడం యువత చేతుల్లోనే ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే 14వ వార్డుకు చెందిన మహేష్‌తో పాటు వంద మంది యువకులకు పార్టీ కండువా వేసి సాదారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు బండి వేణుగోపాల్, రాజవర్ధన్ రెడ్డి, డా.నర్సింహారెడ్డి, గండె చంద్రకాంత్ , సరాఫ్ నాగరాజు, శ్రీపాద్, బుల్లెట్ రాజు, జ్యోతి, వి.రాములు, కె.కృష్ణ, విజయ్‌సాగర్, మారుతి, కోట్ల జగన్ మోహన్ రెడ్డి, ఆలెనూర్ వినోద్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

- 14వ వార్డుకు చెందిన దాదాపు వంద మంది యువకులు ప్రైవేటు వాహనాల్లో పట్టణంలో ర్యాలీ నిర్వహించి మరికల్‌కు తరలివెళ్లారు. మరికల్‌లో ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డిని కలిసి అక్కడి నుంచి మళ్లీ వాహనాల ర్యాలీతో పేట వరకు ఎమ్మెల్యేతో పాటు వచ్చారు.


అప్పిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో వంట గది నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


మరికల్‌లో కస్తూర్బా పాఠశాలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న భక్తులు

కొనసాగుతున్న ప్రతిష్ఠాపన ఉత్సవాలు

నారాయణపేట : స్వకుళ్ సాళి సమాజం (చేనేత) పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మాతా మరిగమ్మ దేవాలయంలో చేపట్టిన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు మంగళవారం మూడో రోజు కొనసాగాయి. భవానీ మాతకు తెల్లవారుజామున అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మహిళా మండలి ఆధ్వర్యంలో విగ్రహాలకు శోడష ఉపచార పూజలు, మంటప ప్రవేశం, హోమం, పుష్పార్చన చేశారు. మధ్యాహ్నం ప్రసాద వితరణ చేశారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నారాయణపేట టౌన్ : ప్రభుత్వం మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్లకు, ఇంజనీర్లకు నూతనంగా కామన్ అప్‌డేటెడ్ విధానం ఏర్పాటు చేయడం తగదని మంగళవారం కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రాన్ని అందించారు. మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్లు, ఇంజనీర్లు కేవలం ఇంటి నిర్మాణాలకు సంబంధించి ప్లాన్ లు వేసి మున్సిపాలిటీకి ఇస్తారన్నారు. వాటిని టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేవిధానం కొనసాగించాలని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

5న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం

నారాయణపేట టౌన్ : పేటలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులను ఈనెల 5న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

బాల్య వివాహాలపై అవగాహన

దామరగిద్ద : మండలంలోని కాన్ కుర్తి జడ్పీహెచ్ ఎస్‌లో మంగళవారం భూమిక ఉమెన్స్ కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీహెచ్ ఎం ప్రభాకర్, పద్మజ, నాగమ్మ, సునిత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సర్వే ప్రారంభం

దామరగిద్ద : మండలంలోని సజనాపూర్, విఠలాపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ శుద్ధీకరణ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 164మంది రైతు కుటుంబాలను సందర్శించి పలు సమస్యలను పరిష్కరించినట్లు తహసీల్దార్ బాలాజీ తెలిపారు.

'ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు చేయించాలి'

నారాయణపేట రూరల్ : గర్భిణులు ప్రభుత్వాసుపత్రుల్లోనే పరీక్షలు చేయించి వారి ప్రసవాలు అక్కడే జరిగేలా ఆశా వర్కర్లు చర్యలు తీసుకోవాలని కోటకొండ పీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆశాడేను పురస్కరించుకుని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు చేయించిన ఆశా వర్కర్లకు గతంలో ఇచ్చిన హామీ మేరకు సొంత ఖర్చుతో ప్రోత్సాహకంగా రూ.500 అందజేశారు. అదేవిధంగా సూపర్‌వైజర్ విజయకుమార్ నిజామాబాద్ జిల్లా రెంజల్‌కు పదోన్నతిపై వెళ్లగా ఆయనకు వీడ్కోలు పలికి సన్మానించారు. కార్యక్రమంలో గోవిందరాజు, శైలజ, ఆశా వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

నారాయణపేట రూరల్ : స్థానిక శ్రీసాయి జూనియర్ కళాశాలలో మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామకృష్ణ, కార్యదర్శిగా భాస్కర్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, సహ కార్యదర్శిగా బాలు, మహిళా అధ్యక్షురాలిగా నర్మద, కార్యదర్శిగా సువర్ణతో పాటు వెంకటలక్ష్మి, మంగమ్మ, కవితలను సభ్యులుగా ఎన్నుకున్నారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	వాసుకి
బాబా 70 ఎంఎం	ఫిదా
బాబా 35 ఎంఎం	నిన్నుకోరి..

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	50	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	40
పాలకూర	30	బీర్నీస్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	50	చౌళకాయ	30

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

అడ్డాకుల: మండలంలోని కందూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ నాగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. బోధనాంశాలపై విద్యార్థులతో సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

మినీ ఇంటర్వ్యూ

గ్రామాభివృద్ధికి కృషి

● పార్వతి, సర్పంచ్, కురుమూర్తి



చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచి, మంచి పేరు తీసుకురావాలన్నదే తమ ప్రధాన ధ్యేయమని స్థానిక సర్పంచ్ పార్వతీ స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు ఏ విధమైన హామీలిచ్చారు?

గ్రామంలో కొన్నేళ్లుగా తాగునీటి సమస్య ఉండేది. దాన్ని పరిష్కరిస్తానని, కరెంటు స్తంభాలన్నింటికి బల్బులు, కొత్తగా డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నానని హామీ ఇచ్చారు.

ఇప్పటి వరకు అమలు పర్చిన అభివృద్ధి పనులేవి?

ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ.5 లక్షల వ్యయంతో వాగు నుంచి రెండు పైప్‌లైన్ వేసి తాగునీటిని అందించాను. మరో రూ.5 లక్షల వ్యయంతో వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేశాం. 3 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను బిగించాం. దీంతో లో ఓల్టేజీ సమస్య పరిష్కారమైంది. గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లను వేయించాం.

ఇంకా అభివృద్ధి పనులు మిగిలాయా?

ఇంకా వార్డుల్లో సిమెంట్ రోడ్లు, కురుమూర్తి గెటు వరకు బీటీ రోడ్లు, గ్రామంలో అందరికి ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించటమే లక్ష్యం.

మరుగుదొడ్ల నిర్మాణంలో లక్ష్యం సాధించచకపోవటానికి కారణమేమి.?

మరుగుదొడ్లను నిర్మించుకున్న వారికి బిల్లులు సకాలంలో రానందు వల్లే లబ్ధిదారులు ముందుకు రావటం లేదు. వచ్చే డబ్బులు సరిపోవు, నిర్మించి ఇస్తే ప్రయోజనం ఉంటుంది.

టాస్క్‌ఫోర్స్ అధికారుల సోదాలు

భూత్పూర్: కిరాణం దుకాణాల్లో కల్తీని అరికట్టాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని అన్ని కిరాణం దుకాణాలను టాస్క్‌ఫోర్స్ ఎస్సై కృష్ణ బృందం, అధికారులు ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఓ కిరాణ కొట్టులో అనుమతిలేని పాన్ మసాలాలు, గుట్కాలు లభించడంతో కిరాణం షాపు యజమానిని అదుపులోకి తీసుకొని భూత్పూర్ పోలీసులకు అప్పజెప్పారు. మండల కేంద్రంలో ఉన్న అన్ని కిరాణ దుకాణాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. కల్తీ వస్తువులు అమ్మినా, కొన్నా చట్టపరమైన చర్యలు ఉంటాయని టాస్క్‌ఫోర్స్ అధికారులు హెచ్చరించారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి'



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మూసాపేట: విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జడ్పీటీసీ రామన్ గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మంగళవారం విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బాలికల విద్య కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కస్తూర్బాల్లో వసతులు కల్పించి కార్పొరేట్‌కు దీటుగా తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బగ్గి కమలమ్మ, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమూద్, సర్పంచ్ భాస్కర్‌చందర్‌గౌడ్, ప్రత్యేకాధికారిణి మంజుల పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

దేవరకద్ర: గ్రామంలోని రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ చెన్నకిష్టన్న అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని మీన్గోనిపల్లి గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. రైతుల యొక్క భూ సమస్యలపై గ్రామసభలో దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ సిరాజుద్దీన్ , ఆర్ఐ జాఫర్, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించాలి'

మూసాపేట: రైతులు కేవలం వ్యవసాయంపైన ఆధార పడకుండా వ్యవసాయ అనుబంధ రంగాలను అనుసరించాలని వ్యవసాయశాఖ ఏడీఏ యశ్వంత్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని జానంపేటలో 8మంది రైతులకు వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం ద్వారా మంజూరైన గేదెలను ఆయన జడ్పీటీసీ రామన్ గౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ రావు మాట్లాడుతూ పశుపోషణ, పాడి పరిశ్రమపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలమ్మ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహమూద్, వ్యవసాయ అధికారులు నాగపల్లి శర్మా, శ్రీనివాసులు, రాజేందర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు శివరాములుయాదవ్, సర్పంచ్ చెన్నమ్మ, ఎంపీటీసీ నక్క శిరీష తదితరులు పాల్గొన్నారు.

తెలుగుపై విద్యార్థులకు అవగాహన

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు తెలుగు సులభంగా నేర్పించేందుకు అవగాహన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కనీస సామర్థ్యాల సాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలుగు భాషపై నైపుణ్యం కలిగించే విధంగా శిక్షణ చేపట్టారు. నజీర్ అహ్మద్, రవీందర్‌రెడ్డి, పుష్పలత, వరలక్ష్మి, రేణుకాబాయి, సృజన తదితరులు పాల్గొన్నారు.

'తల్లిపాలు అమృతం వంటివి'

దేవరకద్ర: తల్లిపాలు అమృతం వంటివని, ప్రతి ఒక్కరూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలను తాగించాలని అంగన్ వాడీ సూపర్‌వైజర్‌ సులోచనమ్మ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం 7వ అంగన్ వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తల్లిపాలు తాగించడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత, నిర్మల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కూలుతున్న గదులు

వరండాల్లో చదువులు

● అసౌకర్యాల మధ్య విద్యా బోధన
● గదుల కొరతతో విద్యార్థుల అవస్థలు



వరండాలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు (ఇన్‌సెట్‌లో) పెచ్చులూడిన పై కప్పు

చిన్నచింతకుంట: తెలంగాణ సర్కారు పాఠశాలను ఆధునీకరించి అందులో మౌళిక వసతులను కల్పిస్తాం. సర్కారు చదువులను, వసతులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మారుస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నా ఇంకా జిల్లాలోని ప్రభుత్వ బడుల పరిస్థితి దారుణంగా తయారైంది. విద్యార్థులకు కనీస సౌకర్యాలు దూరమై తమ విద్యా బోధన సక్రమంగా కొనసాగించలేక పోతున్నారు. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాల. పాఠశాలలో మొత్తం 695 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. కాగా ఇంత మంది విద్యార్థులకు సరిపడా గదులు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 12 గదులున్నా వీటిలో 5వ తరగతి గది పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే కొన్ని గదుల పై కప్పు పెచ్చులు కింద పడ్డాయి. మరి కొంత భాగం నెర్రెలు చాచి ఉన్నాయి. దీంతో విద్యార్థులు తమ చదువులు గత్యంతరం లేక వరండాల్లోను చెట్ల కింద కొనసాగిస్తున్నారు. శిథిలమైన గదుల్లో ఉండేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు భయంతో వణుకుతున్నారు.

ఆరుబయటనే మలవిసర్జన

విద్యార్థులకు మూత్రశాలలు చాలీచాలని విధంగా ఉండటం, అవి సక్రమంగా లేని కారణంగా ఆరుబయటనే విద్యార్థులు మల విసర్జనకు పోవాలంటే జంకుతున్నారు. ప్రహరీ గోడ లేక విద్యార్థులు భయం గుప్పెట్లో తమ చదువులు కొనసాగిస్తున్నారు. కంప్యూటర్ గాని, లైబ్రరి గది, స్టాక్ రూం అవసరం ఉంది. ప్రస్తుతం పాఠశాలలో పీఈటీ పోస్టు ఖాళీతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారని తెలిసింది.

అదనపు గదులు అవసరం

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంది. గదులు సరిపడా లేవు. ప్రభుత్వం అదనపు గదులను నిర్మించాలి. శిథిలమైన గదులను కూల్చి వేయాలి.

- రామలింగం హెచ్ఎం, జడ్పీహెచ్ఎస్, చిన్నచింతకుంట

మండల వైద్యాధికారి కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

భూత్పూర్: మండల వైద్యాధికారి డాక్టర్ సునితారెడ్డి కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలున్ని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం పరామర్శించాడు. అనంతరం డాక్టర్ సునితారెడ్డిని అడిగి పరిస్థితిని తెలుసుకున్నాడు. మెరుగైన వైద్యం అందేవిధంగా చూడాలని ఆసుపత్రి వైద్యులను కోరాడు.

వ్యవసాయంలో మెలకువలు పాటించాలి

● జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఉమామహేశ్వరి



పత్తిపంట పరిశీలిస్తున్న ప్రొఫెసర్, రైతులు

మద్దిగట్ల (భూత్పూర్): వ్యవసాయంలో కొద్దిపాటి మెలకువలు, సస్య రక్షణ చర్యలు పాటించడం వల్ల లాభసాటి పంటలు పండించుకోవచ్చునని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఉమామహేశ్వరి రైతులకు వివరించారు. మంగళవారం మండలంలోని మద్దిగట్ల గ్రామంలో విశ్వవిద్యాలయం విద్యార్థులు గత పది రోజుల నుంచి గ్రామంలో గ్రామీణ వ్యవసాయ అనుబంధ పథకం (సమాచార కేంద్రాన్ని) నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు మద్దిగట్ల గ్రామం వ్యవసాయ పంటల వివరాలు, స్థితిగతులు, గ్రామ ముఖ చిత్రం ద్వారా పంచాయతీ కార్యాలయం ఆవరణలో చిత్రపటాన్ని వేసి రైతులకు మెలకువలు, వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ ఉమామహేశ్వరి పత్తి, వరి, మొక్కజొన్న ఇతర పంటలకు ఆశించే చీడపీడల నివారణ, మొదటి నుంచి వ్యవసాయంలో ఏ విధంగా మెలకువలు పాటించాలి అనే విషయాల గురించి రైతులకు వివరించారు. అనంతరం పంటపొలాలకు వెళ్లి వ్యవసాయంలో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు ప్రొఫెసర్ క్షేత్రస్థాయిలో వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త అరుణ, సర్పంచ్ చంద్రయ్య, ఉపసర్పంచ్ నర్సింహ్మారెడ్డి, బీజేపీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్ చార్జి రవీందర్‌రెడ్డి, రైతులు గంగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వీరితో పాటు వ్యవసాయ విద్యార్థులు సౌమ్య, సువర్ణ, కావ్య, పాల్గొన్నారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నిన్నుకోరి


ఉద్యోగం కంటే కమీషన్ పెంచడం ఉత్తమం

● రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అన్వర్‌పాషా

భూత్పూర్: రాష్ట్రంలో పని చేస్తున్న రేషన్ డీలర్లు ఉద్యోగ భద్రత కోరడం కంటే సరుకులపై కమీషన్ పెంచమని కోరడంలో న్యాయం ఉంటుందని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అన్వర్‌పాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు నిత్యవసర సరకులు సరఫరా చేయడానికి రేషన్ దుకాణాలలో కొత్త పద్ధతులను ప్రవేశపెడుతూ విడతల వారిగా వినూత్న పథకాలను అమలు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. వినియోగదారులకు నిరంతరం సేవలందిస్తున్న రేషన్ డీలర్లకు ప్రభుత్వాలు పట్టించుకొని మాకు రావల్సిన న్యాయపరమైన కమీషన్ను పెంచితే డీలర్లకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఒక వేళ ఉద్యోగ భద్రత కోసం పోరాడితే దానివల్ల రాష్ట్రంలో 30 శాతం మంది రేషన్ డీలర్లకే లబ్ధి చేకూరుతుందన్నారు. మిగితా 70 శాతం మంది డీలర్లు విద్యార్హత, వయస్సు ఇతర కారణాలతో ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హులవుతారని, దీనివల్ల లాభం కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కంటే కమీషన్ పెంచినట్లైతే బాగుంటుందని అన్వర్ పాషా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ దిశగా పోరాడేందుకు మా సంఘం సంసిద్ధంగా ఉందని అన్నారు. న్యాయపరంగా శాంతియుతంగా పోరాడి ప్రభుత్వాన్ని మెప్పించి కమీషన్ పెంచుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్వర్‌పాషా అన్నారు. ఈ సమావేశంలో మండల రేషన్ డీలర్లు నర్సింహులు, మాసిరెడ్డి, తిరుపతమ్మ, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	90	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	30	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	10
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

ఈజీఎస్ పనులపై చిత్రీకరణ

మక్తల్: మండలంలోని గుడిగండ్ల గ్రామంలో ఈజీఎస్‌లో చేపట్టిన పనులపై చిత్రీకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన డంపింగ్ యార్డులు, ఇంకుడు గుంతలు, ఫారంపండ్ పనులను పరిశీలించారు. కూలీలకు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీడీ చంద్రశేఖర్, ఏపీఓ మాధవ్‌రెడ్డి, సర్పంచX హన్మంతు, ఎంపీటీసీ అంజనమ్మ, టీఏ ఆంజనేయులు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై అవగాహన

కోస్గి రూరల్: కోస్గి పట్టణంలోని బీసీ కాలనీలో మంగళవారం ఉపాధి హామీపై అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలోని 15, 16వ వార్డుల్లోని కూలీలు జాబ్‌కార్డు లేకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉపాధి పనులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. అనంతరం జాబ్‌కార్డు ధ్రువ పత్రాలను కూలీలకు అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తుడమ్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కూర శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

ఊట్కూర్: మండల కేంద్రానికి చెందిన రైతు కృష్ణయ్య పొలాన్ని మంగళవారం ఏవో రాజేష్‌ఖన్నా క్షేత్ర పరిశీలన చేశారు. తన కూరగాయల తోట, పత్తి పంటకు పురుగు అంటుకున్నాయని కృష్ణయ్య వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయగా, ఏవో పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఏవో రైతుకు సూచనలు చేశారు. ఏవో వెంట స్థానిక రైతులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఊట్కూర్: విద్యుతX శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తు మంగళవారం ఊట్కూర్ సబ్ స్టేషన్‌లో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏఈ ప్రదీప్‌కు పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్మికులు మగ్బుల్, మైనొద్దీన్, బాలరాజు, ఆంజనేయులు, రవి, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

కర్నెలో హరితహారం

మక్తల్: మండలంలోని కర్నె ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఛత్రపతి శివాజీ యూతX ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచX రాఘవేందర్‌గౌడ్, ఎంపీటీసీ రాధాదత్తురావ్, హెచX ఎం సుభద్ర, ఉపసర్పంచX వెంకటప్ప, ఎస్‌ఎంసీ చైర్మనX రమేష్, ఉపాధ్యాయులు అశోక్, యూతX నాయకులు లింగప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ



మైక్‌సెట్ అందిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

నర్వ: మండలంలోని రాయ్‌కోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లకు అదే గ్రామానికి చెందిన సర్పంచX లక్ష్మీదేవమ్మ కుమారుడు ప్రభాకర్‌రెడ్డి మంగళవారం మైక్‌సెట్‌ను బహూకరించారు. ప్రభు త్వ పాఠశాలల అభివృద్ధికి యువత ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మనX రవికుమార్, ఎంపీటీసీ రవి, ఖాజా మైనొద్దీనX , రసూల్, గ్రా మస్థులు పాల్గొన్నారు.

'దళితులపై దాడులను అరికట్టాలి'

మాగనూర్: టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని, దాడులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ ఎంపీపీ ఆంజనేయులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గడ్డంనరేష్‌లు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. సిరిసిల్లలోని నేరేళ్ల, జిల్లెల్ల గ్రామాల్లో దళితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన పోలీసులపై అట్రాసిటి కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

- ఊట్కూర్, నర్వ మండలాల్లో గ్రామసభలు
- హాజరైన రెవెన్యూ అధికారులు
- భూముల రికార్డుల పరిశీలన
- కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించిన తహసీల్దార్లు

'భూరికార్డులను సరిచేసుకోవాలి'



ఊట్కూర్ మండలం అవుసలోన్‌పల్లి గ్రామసభలో తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు



నర్వ మండలం పాతర్‌చేడ్‌లో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న గ్రామస్థులు

ఊట్కూర్: రైతులు తమ భూముల రికార్డులను సరిచేసుకోవాలని తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అవుసలోన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని, భూముల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భూరికార్డుల అవసరాన్ని రైతులకు వివరించారు. భూరికార్డుల కోసం గ్రామాల్లో ఇంటికి వచ్చే అధికారులకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నా చెప్పాలని కోరారు. అనంతరం గ్రామస్థులు తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించాలని ఆయనకు వినతిపత్రం అందించారు. పులిమామిడి గ్రామంలో నాయబ్ తహసీల్దార్ నాగన్న రెవెన్యూ సభను నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ హన్మేష్‌చారి, అంజప్ప ఆయా గ్రామాల సర్పంచX లు శివరాములు, జ్యోతి, గ్రామస్థులు లక్ష్మణ్, చంద్రశేఖర్, సంజీవ్, కే.నర్సిములు, వీరశేఖర్‌రెడ్డి వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

పాతర్‌చేడ్‌లో...

నర్వ: మండలంలోని పాతర్‌చేడ్ గ్రామ పంచాయతీలో మంగళవారం తహసీల్దార్ జయసుధ రెవెన్యూ రికార్డులను పరిశీలించి, మాట్లాడారు. భూములకు సంబంధించి అవకతవకలు, చేర్పులు, మార్పులను గ్రామసభలో అందరి సమక్షంలో చర్చించుకోవాలని ఆమె సూచించారు. ఈమె వెంట డీటీ వాసుదేవ్‌రావు, వీఆర్వో అనంత పద్మబూషణ్, సర్పంచX లక్ష్మీనర్సింహా, ఎంపీటీసీ రాణి తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ..
ఏబీవీపీ ధర్నా

మాగనూర్ : విద్యారంగ, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషతX ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ వెంకటేశ్వర్‌గుప్తాకు వినతిపత్రం అందించారు. అనంతరం పరిషతX మండల కన్వీనర్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు డిపాజిట్లు లేకుండా ఉచితంగా వసతిని కల్పించాలన్నారు. డిగ్రీ ఫీజులను తగ్గించాలని, హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాములుగౌడ్, దేవప్ప, నర్సిములు, మారుతి, రమేష్, నరేష్, మహేష్, విద్యార్థులు ఉన్నారు.

మక్తల్‌లో : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిషతX భాగ్ కన్వీనర్ శివకుమార్ మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న రూ.4వేల కోట్ల స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో 30 యాక్ట్‌ను ఎత్తివేయాలని, డీఎస్సీని ప్రక్షాళన చేసి లక్ష ఉద్యోగాలు భర్తీ చేయాలని, యూనివర్సిటీల్లో హాస్టల్ డిపాజిట్లు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివప్రసాద్, నరేందర్, శివచందు, పృథ్వి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి రూరల్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ కోస్గి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏబీవీపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో శ్రీకాంతX గౌడ్, అశోక్, నరేందర్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

మాదిగలపై వివక్ష తగదు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె వెంకటయ్య

నర్వ: సీఎం కేసీఆర్ మాదిగలపై వివక్షను వీడి అఖిలపక్షంతో భేటీ అయి ఢిల్లీకి ప్రయాణం చేసేంత వరకు మా దీక్షలను వీడేది లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె వెంకటయ్య అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో సమితి మండల అధ్యక్షుడు శంకర్‌మాదిగ, శరణప్ప, కురుమూర్తి, రామాంజి, అజయ్, నర్సింహా, రామకృష్ణ, వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన దీక్షలు

మక్తల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ఎమ్మార్పీఎస్ దీక్షలు మంగళవారం 13వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జునX రాజు, కర్రెం అంజిలతో పాటు, హోలియ దాసరుల సంఘం నాయకులు నారాయణ, వెంకప్ప, అంజి, శివరాములు, నాగప్ప, పెద్దభీమయ్య, పోలప్ప, లింగప్ప, వెంకటయ్య తదితరులు కూర్చున్నారు.

కళాశాలలో టీఆర్‌ఎస్‌వీ సభ్యత్వం

మాగనూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం జిల్లా యువజన నాయకుడు గవినోళ్ల నర్సింహారెడ్డి, మండల నాయకుడు ఈశ్వర్ యాదవ్‌ల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మంది విద్యార్థులతో సభ్యత్వాన్ని చేయించి, టీఆర్‌ఎస్వీ వాల్‌పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మక్తల్ టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, నేతాజీరెడ్డి, రాజేందర్, శ్రావణ్, భరతX , నరేష్, నాగేష్, రామేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

ఊట్కూర్: మండల కేంద్రంలోని మగ్దుపురం చౌరస్తా వద్ద సోమవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసుస్టేషనX కు తరలించారు. మంగళవారం ఉదయం తహసీల్దార్ తిరుపతయ్యకు బైండోవర్ చేశారు.

వల్లంపల్లి గ్రామంలో చోరీ

ఊట్కూర్: మండలంలోని వల్లంపల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున వడెప్ప అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. సోమవారం రాత్రి భోజనం అనంతరం నిద్రించిన వడెప్ప తెల్లవారుజామున లేచి చూడగా తలుపులు తెరుచుకొని ఉండడంతో నిర్ఘాంతపోయాడు. ఇంట్లో ఇనుపపెట్టెలో దాచి ఉంచిన రూ.50వేలు కన్పించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

• ఇంటర్వ్యూ

మక్తల్‌లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

• ఈఓ సుదర్శనX



మక్తల్ : పట్టణంలో పారిశుధ్యం నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఈఓ సుదర్శనX తెలిపారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడారు.

పట్టణంలోని ఆయా వీధుల్లో డ్రైనేజీలు అధ్వాన్నంగా ఉన్నాయి?, పరిసరాల శుభ్రతపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డ్రైనేజీ నీరు రోడ్లపై పారకుండా మొరం వేయించాం. గుంతలను పూడ్చి వేయించాం. డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాం.

పట్టణంలో నీటి సరఫరా కావడం లేదు?

కృష్ణానదిలో నీరు లేకపోవడంతో సత్యసాయి లిఫ్టునకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రస్తుతం రోజువిడిచిరోజు సరఫరా చేస్తున్నాం.

గుర్లపల్లి తాగునీటి పథకం ఏమైంది.?

గుర్లపల్లి వాగునుంచి మక్తల్‌కు తాగునీటి సరఫరా కోసం పంపుహౌజ్‌లకు కనెక్షనX ఇచ్చాం. పూర్తిస్థాయిలో నీరు రావడం లేదు. ఇటీవల రెండు 5ఎఫ్‌సీ మోటార్లు కాలిపోగా మరమ్మతులు చేయిస్తున్నాం.

కూరగాయల షెడ్ల నిర్మాణం పనులు ఎంతవరకు వచ్చాయి.?

సర్వే నంబర్ 5లో నూతనంగా చేపట్టిన కూరగాయల దుకాణ సముదాయం పనులు పురోగతిలో ఉన్నాయి. ఈనెలాఖరు వరకు పూర్తి చేస్తాం.

కొత్త కూరగాయల మార్కెట్‌లో రోడ్లపై కూరగాయలు పెట్టి విక్రయిస్తున్నారు? దీంతో స్థానిక వ్యాపారులు తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని అంటున్నారు కదా.?

కూరగాయల మార్కెట్‌లో అనుమతి లేని వారిని తొలగిస్తాం. రోడ్లపై ఎవరైనా గంపలు పెట్టి కూరగాయలు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహ

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విద్యుదాఘాతంతో

ఇద్దరు రైతుల మృతి



స్టాటర్ దగ్గర సక్ర్యాసీత్యా మృతదేహం



రైతు కృష్ణయ్య మృతదేహం

తిమ్మాజిపేట(పోతిరెడ్డిపల్లి)/: వేర్వేరు చోట్ల మంగళవారం ఇద్దరు రైతులు విద్యుదాఘాతంతో మృతిచెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో మంగళవారం బావాజిపల్లి కృష్ణయ్య (58)అనే రైతు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల కథనం మేరకు.. తనకున్న అయిదెకరాల పొలంలో కొంత పత్తి, జొన్న సాగుచేశాడు. వరి వేసేందుకు నారువేసి మంగళవారం ఉదయం కరిగెట మల్లకు నీరు పెట్టేందుకు వెళ్లాడు. మోటారు నడవకపోవడంతో విద్యుత్ స్టాటర్‌ను పరిశీలిస్తుండగా డబ్బాకు విద్యుత్ సరఫరాకావడంతో అయన అక్కడికక్కడే కుప్పకూలాడు. చుట్టు పక్కల రైతులు వచ్చి బయటకు తీసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. కృష్ణయ్య గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండడటం వల్ల గ్రామ ప్రజలు, నాయకులు మల్లయ్యగౌడ్, రామస్వామి, తిరుపతయ్యగౌడ్, మాసిరెడ్డి, బాల్‌రాజులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. మల్లయ్యగౌడ్ రూ.3 వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం శవాన్ని జడ్చర్ల ఆసుప్రతికి తరలించారు.

నారాయణపేటరూరల్: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండలం బోయిన్‌పల్లి తండాలో చోటుచేసుకుంది. తండావాసుల కథనం మేరకు.. తండాకు చెందిన సక్ర్యాసీత్యా(60)మంగళవారం 11గంటల ప్రాంతంలో తన పొలంలో బోరు మోటారును ప్రారంభించబోయి స్టాటర్ దగ్గర వైర్లు తేలి ఉండడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. గంట తర్వాత గమనించిన తండావాసులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. మృతుడికి భార్య కుంటికిష్టమ్మతో పాటు ఇద్దరు మగ, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు కాగా మరొకరికి కావాల్సిఉంది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని టీఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు.

ఉపాధితోనే పేదరిక నిర్మూలన

● బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ కిషన్‌రెడ్డి



కిషనX రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన మైనార్టీలు

కొత్తకోట: దేశ ప్రజలకు ఉపాధి ఆవకాశాలు కల్పిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, అదే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ పని చేస్తున్నారనీ బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కొత్తకోటలో పలువురు మైనార్టీలు బీజేపీలో చేరిన సందర్భంగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిషనX రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు మైనార్టీలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. పార్టీలో చేరిన ముస్లింలను అక్కున చేర్చుకొని సమాన అవకాశాలు కల్పించాలన్నారు. దేశం అభివృద్ధి చెందితే లబ్ధి పొంది లాభపడేది ముస్లింలేనని పేర్కొన్నారు. 50 ఏళ్ళు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకొందన్నారు. అలాగే ఎంఐఎం పేరుతో రాజకీయాల్లో పదవులు అనుభవిస్తున్న నాయకులు వారి అభివృద్ధే లక్ష్యంగా ఆస్తులు కూడ బెట్టారే గాని సామాన్య ముస్లింల బాగుకోసం పని చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే మోదీ విదేశీ పర్యటనలు చేస్తున్నరని చెప్పారు. రానున్న రోజుల్లో భారత్ అగ్రదేశంగా మారబోతోందన్నారు. రాహుల్ గాంధీ రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు మోదీకి తిరుగులేదన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రావుల రవింద్రనాథ్‌రెడ్డి, అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, రజీని, రాజవర్ధన్‌రెడ్డి, సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీ. కృష్ణ, ఎగ్గని నర్సిహులు, నారాయణ, నాగభూషణం గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, సాయిరాం, నరెందర్‌గౌడ్, రాంమోహన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వనపర్తి శ్రీను, తోళ్ళ నరెందర్, దాసరి సురేష్ తదితరులు ఉన్నారు.

గిరిజన సంక్షేమానికి పెద్దపీట: మంత్రి జూపల్లి



ఎంగంపల్లి తండాలో మొక్కలు నాటుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెంట్లవెల్లి: గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం ఎంగంపల్లి తండాలో గిరిజనుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంగంపల్లి తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎనX ఆర్ఈజీఎస్ నిధులు రూ.55 లక్షలతో నేటి నుంచి సీసీ రోడ్ల పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గ్రామానికి సోలార్‌లైట్లు, వాటర్ ట్యాంక్‌లు, ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని చెప్పారు. ఎంగంపల్లి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామన్నారు. పెంట్లవెల్లి నుంచి ఎంగంపల్లి మీదుగా వచ్చే వాగులో బ్రిడ్జి ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిరంజనX రావు, జడ్పీటీసీ హన్మంతX నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మనX ఎండి.ఎక్బాల్, సర్పంచX కోట్ల సురేందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, సింగిల్‌విండో చైర్మనX రఘుపతిరావు, తహసీల్దార్ వెంకటరమణ, పోతుల వెంకటేశ్వర్లు ఎంపీడీవో నాసర్‌రెడ్డి, గిరిజన సంఘ నాయకులు గోపీనాయక్, వార్డు సభ్యులు ఎర్రశ్రీను, సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ సైదయ్య, మురళి నాయక్, సిద్ధునాయక్, లక్ష్మనX నాయక్, బాలీశ్వరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి కాలువ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలి...

పాన్‌గల్ : వనపర్తి జిల్లా పానX గల్ మండలంలో అసంపూర్తిగా ఉన్న భీమా, కేఎల్ఐ కాలువ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని మంత్రి జూపల్లి అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కేతేపల్లిలో నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి భీమా, కేఎల్ఐ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసుకొనేందుకు అధికారులు కాలువ పనులపై దృష్టి సారించి వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

హరితహారంలో ప్రతి ఒక్కరం మొక్కలు నాటి తెలంగాణ రాష్ట్రాన్ని హరితవనంలా మార్చేందుకు కృషి చేద్దామని మంత్రి జూపల్లి పిలుపునిచ్చారు. కేతేపల్లిలో గ్రామ ఐక్య సహకార సంఘం సభ్యులకు ఆయన మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్కరు పది మొక్కలచొప్పున నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జడ్పీటీసీ రవికుమార్, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు ముంతభాస్కర్ యాదవ్, జూరాల, కేఎల్ఐ అధికారులు ఏపీఎం మద్దిలేటి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవర్దన్‌సాగర్, సర్పంచX రేవతిరాజుగౌడ్, పాన్‌గల్ ఎంపీటీసీ రాంచందర్ యాదవ్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, చక్రవెంకటేష్, సింగోటం, వెంకటయ్య, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీవచ్ఛవాలుగా బతికే బదులు బయటకురండి

● టీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే సంపతX పిలుపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంపతX కుమార్

మహబూబ్‌నగర్: టీఆర్ఎస్‌లో మనసు చంపుకుని జీవచ్ఛవాలుగా బతికేబదులు ఆ పార్టీని వీడి బయటకు రావాలని అలంపూర్ ఎమ్మెల్యే సంపతX కుమార్ అన్నారు. దళితులపై దాడులు జరిగినా ఆ పార్టీలో ఉన్న దళితులు ప్రశ్నించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పైగా టీఆర్ఎస్‌లో ఉన్న దళితనేతలే మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ పర్యటనపై దుర్భాషలాడటం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉంటూ జాతికి అవమానం జరిగినా నోరుమెదపకుండా ఉండేకన్నా బయటకు వచ్చి దళితపులుల్లా బతుకుదామని సూచించారు. సోనియాగాంధి, మీరాకుమార్ దయవల్ల తెలంగాణ ఏర్పడితే టీఆర్ఎస్‌కు చెందిన బాల్కసుమనX , రాజయ్య, కర్నెప్రభాకర్, తలసానిశ్రీనివాస్‌యాదవ్‌లు పదవులు అనుభవిస్తున్నారని, కాంగ్రెస్ పెట్టిన భిక్షతో పదవులు అనుభవిస్తున్న ఈ నాయకులు మీరాకుమార్ పర్యటనపై ఇష్టానుసారంగా మాట్లాడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రగతిభవనX , ఫాంహౌస్‌ల ముందు మోకరిల్లి దళిత వ్యతిరేకులుగా మారుతున్నారని, వీళ్ళను చూసి దళితజాతి సిగ్గుపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాళ్ళ మాటలు చూస్తుంటే దళిత ప్రజాప్రతినిధిగా తాను సిగ్గుపడుతున్నానని, దళిత జాతి అసహ్యించుకుంటోందన్నారు. చివరకు వీళ్లను చూస్తే ఇంట్లో ఉన్న భార్యా, పిల్లలు అసహ్యించుకునే ప్రమాదం ఉందన్నారు. దళితుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి దళిత పక్షపాతిగా ఎన్నోకార్యక్రమాలు చేపట్టిందన్నారు. దళితజాతి రోషం, పౌరుషం ఉన్న జాతి అని ఇష్టానుసారంగా మాట్లాడినా మరోసారి నేరెళ్ళ ఘటనలాంటివి పునరావృత్తమైనా సహించబోమన్నారు. దళితులకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని చెప్పుకుంటున్న టీఆర్ఎస్ నేతలు ఈ మూడేళ్ళలో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై టీఆర్ఎస్ దళిత నేతలు చర్చకు రావాలని సవాల్‌చేశారు. తేదీ, సమయం ఎక్కడో మీరేచెప్పాలని ఎక్కడికి రమ్మన్నా రావడానికి సిద్ధమని, దళితులకు మేమే మెరుగ్గా చేశామని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమన్నారు. తన సవాల్‌కు పైన పేర్కొన్న నాయకుల్లో ఎవరైనా స్పందించాలని లేదంటే మీరు దళిత వ్యతిరేకులని ప్రజలు భావిస్తారన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు డా.ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు కంచిమి లక్ష్మణ్, రాష్ట్రనేతలు వేణుగోపాల్, బొల్లుకిషనX పాల్గొన్నారు.



ఎత్తిపోతలకు జీవం

- ప్రధాన ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదల
- ఎగువ నుంచి నీరు వస్తుందనే ధైర్యంతో ముందడుగు
- భీమా-2తో వనపర్తి జిల్లా సస్యశ్యామలం
- పచ్చని తోరణంలా మారనున్న గద్వాల
- భీమా-1 ద్వారా మక్తల్ ప్రాంతం కళకళ
- కృష్ణానది ఉప్పొంగితేనే కల్వకుర్తి ఎత్తిపోతలకు నీరు

గతేడాది ప్రాజెక్టుల ద్వారా సాగు ఇలా

ప్రాజెక్టు	ఆయకట్టు	సాగైంది
నెట్టెంపాడు	2 లక్షలు	1.20లక్షలు
కల్వకుర్తి	3.75లక్షలు	1.46లక్షలు
భీమా-1	1.11లక్షలు	40వేలు
భీమా-2	92వేలు	60వేలు
జూరాల	1.04లక్షలు	1లక్ష

(ఆంధ్రజ్యోతి, వనపర్తి): ఎట్టకేలకు ఎత్తిపోతల పథకాలకు జీవం వచ్చింది. ఎగువన కర్ణాటక నుంచి కృష్ణా నదికి వరద వస్తున్న కారణంగా భవిష్యత్‌లో ఇబ్బందులు ఏర్పడరాదనే ఉద్దేశంతో అధికారులు ప్రధాన ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదలను ప్రారంభించారు. దీంతో సదరు పథకాల ఆయకట్టు రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. కృష్ణానదిపై తెలంగాణలో ఉన్న ఏకైక ప్రాజెక్టు జూరాల. ఈ ప్రాజెక్టు ఎన్నో ఎత్తిపోతల పథకాలకు అదెరువుగా ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం నిర్మించిన ఎత్తిపోతల పథకాలు అన్నింటికీ ఇదే ఆధారంగా ఉంది. అయితే గతంలో ప్రతీ ఏటా వందలాది టీఎంసీలు పాలమూరు జిల్లాకు ఉపయోగపడకుండానే వేరే రాష్ట్రానికి వెళ్లేవి. నిత్యం కరువు కాటకాలతోవిలవిల్లాడే ఈ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టులు నిర్మించే వెసులుబాటు లేకపోవడం, కృష్ణా నది ప్రవహించే ప్రాంతానికి ఉమ్మడి జిల్లాలోని ఎక్కువ ప్రాంతం ఎత్తులో ఉండటంతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు అనివార్యమయ్యాయి. జూరాల ఆధారంగా గతప్రభుత్వాలు జవహార్ నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, రాజీవ్ భీమా 1,2 పథకాలను ప్రారంభించారు.అనివార్య కారణాలతో ఇన్నేళ్లు పెండింగ్‌లో పడిపోయినప్రాజెక్టులు స్వరాష్ట్రంలో పూర్తయ్యాయి. గతేడాది3.66లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరివ్వగాఈ సంవత్సరం దాదాపు4.50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇచ్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

భవిష్యత్ పచ్చతోరణం..

ఉమ్మడి పాలమూరు జిల్లాలకు నీరందించే ఎత్తిపోతల పథకాలు ఎంతో కాలంగా పెండింగ్‌లో పడుతూ వచ్చాయి. గత సంవత్సరం ఖరీఫ్ సగంలో ఉన్నప్పుడు భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు. రబీలో మిషన్ కాకతీయ ద్వారా మరమ్మతు చేసిన చెరువులు, కుంటల్లోకి నీరు వదిలారు. ఎత్తిపోతల పథకాలు కొత్తవి కావడం, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, ఫీడర్ చానల్స్ నిర్మించకపోవడంతో ఆయకట్టు వాటికింద స్థిరీకరించలేదు. దీంతో ఆయా చెరువులు, కుంటల కింద ఉన్న ఆయకట్టుకు నీరందించారు. ప్రధాన కాలువల వెంబడి ఉన్న రైతులు కూడా నీటిని మోటార్ల ద్వారా పంపింగ్ చేసుకున్నారు. గత రబీలో ఈ రకంగా ప్రభుత్వం ఉమ్మడి జిల్లా పరిధిలో 3.66 లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది. అయితే ఈ సంవత్సరం ఖరీఫ్‌కు అన్ని ఎత్తిపోతల పథకాలు అందుబాటులో ఉండటం, ఎగువ నుంచి వరద వచ్చే అవకాశం ఉండటంతో 4.50 లక్షల ఎకరాలకు సాగునీరందించే అవకాశాలు ఉన్నాయి. అన్ని ఎత్తిపోతల పథకాల కింద డీసీ, ఎఫ్‌సీలు, నిర్మించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేస్తే భవిష్యత్ పాలమూరు పచ్చతోరణంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఎగువ నుంచి వరద ఆశలు..

ఎగువ నుంచి వరద వస్తుందనే ఆశతో ఎత్తిపోతల పథకాలకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. వచ్చే వరద మొత్తం జూరాలకు చేరే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ ఎగువన వర్షాలు కురవకపోతే భవిష్యత్‌లో వనపర్తి, అచ్చంపేట, మహబూబ్‌నగర్, దేవరకద్ర మంచినీటి పథకాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పట్టిసీమ ద్వారా ఏపీ ప్రభుత్వం గోదావరి నీరు కృష్ణా బేసిన్‌లోకి మళ్లించుకుంటుండటంతో పాత ఒప్పందం ప్రకారం కర్ణాటక ప్రభుత్వం కేటాయింపుల కంటే కృష్ణానీటిలో 22 టీఎంసీలు అదనంగా వాడుకుంటున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. మళ్లీ వరద వచ్చే సమయానికి సదరు ప్రాజెక్టుల నుంచి చిన్న రిజర్వాయర్లకు నీటి మళ్లిస్తే కష్టాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

జూరాల నుంచి 4,159 క్యూసెక్కుల నీటి విడుదల..

ఈ ఏడాది కృష్ణా నది నుంచి వరద అంతంతమాత్రంగానే వస్తోంది. జూన్ నెల మొదట్లో కురిసిన వర్షాలతో భీమా నది ద్వారా కొంత నీరు జూరాల ప్రాజెక్టులోకి చేరింది. పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా మొదటల్లో 7 టీఎంసీలకు నీటిమట్టం చేరింది. ప్రస్తుతం ప్రధాన ఎత్తిపోతల పథకాలతోపాటు ఎడమ, కుడి, సమాంతర కాలువలకు నీటి విడుదల చేయడంతో 5.562 టీఎంసీలకు చేరింది. అయితే ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపూర్‌లో పూర్తిస్థాయి సామర్థ్యానికి ఒక్క టీఎంసీ మాత్రమే తక్కువగా ఉండటంతో వారు వచ్చిన వరదను వచ్చినట్లు వదిలే అవకాశాలు ఉన్నాయి. అయితే ఎగువన వర్షాలు కురవకపోవడంతో ఎక్కువ వరద రావడం లేదు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు నుంచి నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్-1కు 650, కోయిల్‌సాగర్ లిఫ్ట్ 315, ఎడమ ప్రధాన కాలువకు 900, కుడి ప్రధాన కాలువకు 656, సమాంతర కాలువకు 811, భీమా లిఫ్ట్-2కు 77 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వరద వస్తుందన్న ఆశల మేరకు ముందుగానే అన్ని ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం ప్రారంభించడంతో సంబంధిత ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆగస్టు నెలలో ఎగువన కురిసే వర్షాలపైనే నీటి విడుదల పరిమాణాలు ఆధారపడి ఉంటాయనేది సుస్పష్టంగా తెలుస్తోంది.

నీటి విడుదలతో ఆనందం



భీమా లిఫ్టుద్వారా సాగునీటిని విడుదల చేయడంతో ఆనందంగా ఉంది. కాలువల సమీపంలో ఉన్న బోరుబావుల్లో నీటి మట్టం పెరిగిసాగుకు అవసరమైనన నీరు అందుతుంది. అలాగే చెరువుల కింద ఆయకట్టు మొత్తం సాగులోకి వస్తుంది.

- జలేందర్‌రెడ్డి, రైతు, కొత్తకోట

అందరికి చేతి నిండ పని

లిఫ్టు ద్వారా సాగునీటిని విడుదల చేయడంతో చెరువులకు జలకళ వచ్చింది. గ్రామంలోని కూలీలందరికి చేతి నిండ పని లభిస్తుంది. అలాగే రైతులకు సైతం తమ పొలాలు సాగు చేసుకోవడానికి వీలుంటుంది.



- వెంకటయ్య, సంకిరెడ్డిపల్లి

అమ్మఒడికి దూరం

- మాతాశిశు సంరక్షణ కార్డుల్లో అసంపూర్తి వివరాలు
- నమోదు చేయడంలో ఏఎన్ఎంల నిర్లక్ష్యం
- ట్యాబుల వినియోగానికి శిక్షణ ఇచ్చినా తెలియదంటున్న వైనం
- పుట్టిన 24 గంటల్లో వేయాల్సిన టీకాలు 4 రోజులైనా వేయని సిబ్బంది
- పట్టించుకోని పీపీ యూనిట్ ఏఓలు
- మెడికల్ ఆఫీసర్ల పర్యవేక్షణ కరువు
- జిల్లాలో 198 మంది వివరాలు పెండింగ్‌లో..



మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): మహిళ గర్భం దాల్చిన వెంటనే పీహెచ్ పీ పరిధిలో ఉండే ఏఎన్ఎం వారిని గుర్తించి, మాతా శిశు సంరక్షణ కార్డును జారీ చేస్తారు. నాటి నుంచి బిడ్డ పుట్టి, పూర్తి టీకాలు వేసే వరకు జరిగిన ప్రతి విషయాన్ని అందులో నమోదు చేస్తారు. అమ్మఒడి పథకానికి సంబంధించి గర్భిణికి నాలుగు సార్లు వైద్య పరీక్షల(ఆంటినెంటల్ చెకప్స్) వివరాలు, భర్త పేరు, పూర్తి చిరునామా, ఆధార్ కార్డు, ఇంటి నంబరుతో పాటు పీహెచ్ సీ పరిధిలో ఆ తల్లికి ఒక ఐడీ నంబర్(మథర్ ఐడీ) కూడా ఇచ్చి ఆ కార్డులో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇదివరకు కాన్పు జరిగితే ఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? పుట్టిన బిడ్డ వివరాలు కూడా అందులో రాయాలి. ఈ ప్రక్రియ అంతా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఏఎన్ఎం ఎంలు చేయాలి. ఈ వివరాలు నమోదు చేసేందుకు వారికి ఆన్ మోల్ ట్యాబులను కూడా ఇచ్చారు. కానీ దాదాపు 80 శాతం కార్డులలో వివరాలు అసంపూర్తిగా ఉన్నాయి. మదర్ ఐడీ, పూర్వపు కాన్పు(ప్రీవియస్ డెలివరీ) వివరాలు పూర్తిగా నమోదు చేయడం లేదు. దీంతో కేసీఆర్ కిట్ ఇచ్చే క్రమంలో ఆన్ లైన్ సమస్యలు వస్తున్నాయి. ప్రధానంగా జనరల్ ఆస్పత్రి, ఏరియా ఆస్పత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోనే ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు జరిగిన తర్వాత కేసీఆర్ కిట్ అందజేస్తారు. అక్కడే వారి కాన్పు వివరాలు నమోదు చేసి, ఆన్ లైన్ లో రాష్ట్ర కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. దాని ఆధారంగానే రూ.12 వేల ప్రోత్సాహకానికి అర్హులవుతారు. కానీ ఈ వివరాలు అసంపూర్తిగా ఉండడంతో ఆన్ లైన్ ప్రక్రియలో సమస్యలు వస్తున్నాయి. ఆ వివరాలు నమోదు చేయాలంటే పీహెచ్ సీ లాగిన్ లోనే నమోదు చేయాల్సి ఉంటుంది. దీంతో జిల్లా వ్యాప్తంగా 198 మంది బాలింతల కాన్పు వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి.



జిల్లా ఆసుపత్రిలోని బాలింతలు

టీకాల డబ్బులకు అనర్హులవుతున్న వైనం

అమ్మఒడి పథకంలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేసుకొని ఆడపిల్ల పుడితే రూ. 13 వేలు, మగపిల్లవాడు పుడితే రూ. 12 వేలు ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. మూడో విడతగా ఇచ్చే రూ.2 వేలు బిడ్డకు టీకాలు వేసిన తర్వాతనే ఇస్తారు. అయితే ఈ మూడు జీరో డోస్ టీకాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే మూడున్నర నెలల తర్వాత వేసే టీకాలను లెక్కకడతారు. డెలివరీ తేదీ, టీకాలు వేసిన తేదీని టాలీ చేసిన తర్వాతనే టీకాల డబ్బులకు అర్హులుగా నిర్ణయిస్తారు. కానీ పుట్టిన 24 గంటల్లో కాకుండా 6 రోజుల తర్వాత టీకాలు వేయడంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పుట్టిన 24 గంటలలోపు కాకుండా మరో 14 గంటల్లో కూడా టీకాలు వేసి, కార్డులో నమోదు చేసేందుకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. దాన్ని కూడా అమలు చేయడం లేదు.

ఏఎన్ఎం ఎంల నిర్లక్ష్యం

మాతా శిశు సంరక్షణ కార్డుల్లో ప్రతి అంశాన్నీ క్షేత్రస్థాయిలో ఉండే ఏఎన్ఎం ఎంలు నమోదు చేయాలి. కానీ వారి నిర్లక్ష్యం కారణంగా ఈ పథకానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. అమ్మఒడి వివరాల నమోదు కోసం ట్యాబులు ఇచ్చినప్పటికీ వాటిని వినియోగించడంలో అలసత్వం వహిస్తున్నారు. వివరాల నమోదుకు ఆరు సార్లు జిల్లా, పీహెచ్ సీ స్థాయిలలో శిక్షణలు కూడా ఇచ్చారు. ఎలా నమోదు చేయాలో తెలియడం లేదని కొందరు, ట్యాబులు పనిచేయడం లేదని ఇంకొందరు, ఇంటర్నెట్ రావడం లేదని మరికొందరు సాకులు చెబుతున్నారు. వారిపై మెడికల్ ఆఫీసర్ల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది.


టీకాల జాడేది?

ఆస్పత్రిలో జన్మించిన 24 గంటల్లో బిడ్డకు హెపటైటిస్(బి), బీసీజీ, ఓపీజీ టీకాలు వేయాలి. ఈ విషయాన్ని ప్రతి మాతా శిశు సంరక్షణ కార్డు చివరి పేజీలో ఏయే నెలల్లో ఏయే టీకాలు వేయాలి? ఇలా ప్రతి విషయం ముద్రించి ఉంటుంది. కానీ జనరల్ ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన బిడ్డకు 24 గంటల్లో ఈ మూడు టీకాలు వేయడం లేదు. ఏఎన్ఎం ఎంలు వారికి తోచినపుడు 3 నుంచి 6 రోజుల మధ్యలో వేస్తున్నారు. అవి కూడా బీసీజీ, ఓపీ టీకాలు మాత్రమే వేస్తున్నారు. పసిరికలకు సంబంధించిన హెపటైటిస్ బీ టీకా వేయడం లేదు. టీకాలు వేసిన తర్వాత ఆ వివరాలను కార్డులో నమోదు చేయడం లేదు. ఈ ప్రక్రియను ఆస్పత్రి ఆవరణలో ఉన్న పీపీ యూనిట్ ఏఎన్ఎం ఎంలు నిర్వహించాల్సి ఉండగా ఏఓ కుంటి సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారు.

- గుండుమల్ గ్రామానికి చెందిన లక్ష్మి ఈనెల 22న జనరల్ ఆస్పత్రిలో మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రసవించింది. ఆమె బిడ్డకు బీసీజీ, ఓపీ టీకాలు మాత్రం ఈనెల 26న వేశారు. మహబూబ్‌నగర్ మండలం జమిస్తాపూర్ గ్రామానికి చెందిన యాదమ్మ ఈనెల 21న మధ్యాహ్నం ఒంటి గంటకు మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ శిశువుకు ఈనెల 27న బీసీజీ, ఓపీ వ్యాక్సిన్ ను వేశారు. ఒక్కొక్కరికి 4 నుంచి 5 రోజుల తేడాలో వ్యాక్సిన్ వేశారు. వేసిన వ్యాక్సిన్ వివరాలు కూడా కార్డులో నమోదు చేయలేదు. ఆస్పత్రిలో కాన్పు చేయించుకున్న ప్రతి ఒక్కరికి ఇలాగే జరుగుతోంది.



మాతా శిశు సంరక్షణ కార్డుల్లో అసంపూర్తిగా వివరాల నమోదు చేసిన దృశ్యం



పూర్వపు డెలివరీ వివరాలు నమోదు చేయని కార్డు

వివరాల నమోదు అడ్డంకులను తొలగిస్తాం

అమ్మఒడికి సంబంధించిన వివరాల నమోదులో క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. అయితే వాటిని అధిగమించేందుకు ఎన్ హెచ్ ఎం విభాగంలో ఇద్దరు సిబ్బందిని ఏర్పాటు చేశాం. ఆన్ లైన్ లో వివరాల నమోదుకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వారిని సంప్రదిస్తే పరిష్కరిస్తున్నారు. మాతా శిశు సంరక్షణ కార్డులో పూర్తి వివరాలు నమోదు చేసేలా కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. జిల్లా ఆస్పత్రిలో టీకాలు వేయకపోవడం నా దృష్టికి వచ్చింది. అందుకే అర్బన్ హెల్త్ సెంటర్ల నుంచి ఇద్దరు ఏఎన్ఎం ఎంలను డిప్యూటేషన్ పై తీసుకుంటున్నాం. పీపీ యూనిట్‌లోని ఏఎన్ఎం ఎంలతో పాటు ఈ ఇద్దరు కూడా అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పిల్లలకు టీకాలు వేసేలా చూస్తారు. టీకాల నమోదు లేక ఏ ఒక్కరు కూడా ఆ డబ్బులు పొందేందుకు అనర్హులు కాకుండా చూస్తాం.

- డాక్టర్ హరిశ్చంద్రరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

పంటలకు ఊపిరి

- రెండురోజులుగా కురుస్తున్న వర్షం
- రైతన్నల హర్షం
- మరో రెండు రోజుల పాటు వర్షాలు

(ఆంధ్రజ్యోతి,గద్వాల) : జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు పంటలను మురిపించాయి. నెల రోజుల పాటు వర్షాల కోసం ఎదురుచూసిన రైతన్నలకు కురుస్తున్న వర్షాలు పంటలను బతికించాయంటూ ఆనందపడుతున్నారు. మరో రెండు, మూడు వర్షాలు కురిస్తే వరినాట్లు మొదలుపెట్టే అవకాశం ఉంటుందని మొలకెత్తిన పత్తి, కంది, కాటన్ సీడ్, వేరుశనగ, ఇతర పంటలకు ఎంతో ఊపిరినిచ్చాయి. సాగునీరు లేక ఎండిపోతున్న క్రమంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు పంటలకు ఊరటనిచ్చాయి. మరో పక్క జూరాల ప్రాజెక్టు నుంచి వస్తున్న కాలువ నీళ్లు కూడా పంటలకు ఆసరాగా నిలిచాయి.

85వేల ఎకరాల్లో పత్తి సాగు

జిల్లాలో 35వేల ఎకరాల్లో కాటన్ సీడ్ సాగయ్యింది. మరో పక్క 50వేల ఎకరాలకు పైగా కమర్షియల్ పత్తి కూడా ఈ సారి అధికంగా రైతులు సాగు చేశారు. జూన్ నెలలో సాధారణ వర్షాపాతం కంటే రెట్టింపు వర్షాపాతం నమోదయ్యింది. దీంతో రైతులు హడావుడిగా విత్తనాలను చల్లారు. మొలకెత్తిన విత్తనాలు పెరిగి పెద్దవడానికి అవసరమైన నీరు లభ్యం కాక ఎదగాల్సిన స్థాయిలో మొక్క ఎదగలేకపోవడంతో రైతులు వరుణుడి కరుణ కోసం ఎదురుచూపుల్లో బతుకుతూ వస్తున్నారు. చివరకు జులై 31న కొద్దిపాటి వర్షం కురువగా మంగళవారం మాత్రం భారీగా వర్షాపాతం నమోదైంది. దీంతో పంట చేళ్లకు ఆశించిన స్థాయిలో వర్షపు నీరు అందడంతో రైతులు ఆనందంలో మునిగిపోయారు.

కంది, వేరుశనగ, ఆముదం పంటలు కూడా ఊపిరి

వర్షాధార పంటలుగా సాగవుతున్నటువంటి కంది, వేరుశనగ, ఆముదం, జిల్లాలో సుమారు 20వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ పంటలకు నెల రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో పంటలు అతలాకుతలంగా అయ్యాయి. చివరకు ఎండిపోయే దశలో మంగళవారం కురిసిన భారీ వర్షం పంటలకు ఊపిరినిచ్చాయి. ఈ పంటలు కూడా మరో నెల రోజుల పాటు వర్షాలు కురువకున్న బతకడానికి, ఏపుగా పెరగడానికి అవకాశం లభించినట్లయ్యింది. జిల్లాలో వరినాట్లు వర్షాలు లేకపోవడం వల్ల మొదలు కాలేదు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పింది.



సాగవుతున్న కాటన్ సీడ్ పంట

జూరాల నుంచి నీరు

నారాయణపూర్ నుంచి జూరాలకు వరద వస్తుందనేటటువంటి ఆశతో ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేశారు. తొలుతగా కుడి, ఎడమకాలువలకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా-1, 2 సమాంతర కాలువలకు నీటిని విడుదల చేశారు. భీమా లెఫ్ట్‌కు 77 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 811 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్‌కు 900 క్యూసెక్కులు, కుడి కాలువకు 656 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 315 క్యూసెక్కులు, భీమా లెఫ్ట్-1 650 క్యూసెక్కులు, నెట్టెంపాడు 750 క్యూసెక్కులు విడుదల చేస్తుండడంతో రైతులు తమ పంటలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరో పక్క వరినాట్లను మొదలుపెట్టే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

మంగళవారం నమోదైన వర్షాపాతం

జిల్లాలో ఆగస్టు 1న 19.1సెం.మీ సాధారణ వర్షాపాతం కాగా, 23.4సెంటిమీటర్ల వర్షాపాతం నమోదైంది.

వర్షాపాతం వివరాలు

మండలం	వర్షాపాతం (మి.మీలలో)
కేటీదొడ్డి	18.8
ధరూర్	9.9
గద్వాల్	22.1
ఇటిక్యాల	60.0
మల్దకల్	17.0
గట్టు	19.9
అయిజ	6.2
రాజోలి	24.8
వడ్డేపల్లి	21.6
మానవపాడు	41.8
ఉండవెల్లి	32.2
అలంపూర్	5.04

కాటన్ సీడ్, కమర్షియల్ సీడ్‌పై పెరిగిన ఆశలు

తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కాటన్ సీడ్ సాగు భారీగా పెరిగింది. ప్రతి సంవత్సరం 25వేల నుంచి 30వేల ఎకరాల్లో సాగవుతున్న క్రమంలో ఈ సారి 35వేల ఎకరాలకు సాగు పెరిగింది. దీంతో వ్యాపారులు, రైతులు, జిన్నింగ్ మిల్లు యజమానులు అందరు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సాగు ఏపుగా పెరగడానికి దోహదపడిందని, వాతావరణం అనుకూలించిందని మురిసిపోతున్నారు. దీనికి తోడు జిల్లాలో గత సంవత్సరం 35వేల ఎకరాల్లో మిరపసాగయ్యింది. ఈ సారి ఇప్పటి వరకు ఒక ఎకరం కూడా మిరపను సాగు చేయకుండా రైతులు మొత్తానికి మొత్తంగా కమర్షియల్ సీడ్ పత్తిని సాగు చేశారు. కమర్షియల్ సీడ్ పత్తి 50వేలకు పైగా సాగయ్యింది. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఇదే తీరులో కురిస్తే ఆశించిన దిగుబడులు వస్తాయని భావిస్తున్నారు.



సాగవుతున్న వరి పంట

4 వరకు పవిత్రోత్సవాలు

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణంలోని కొత్తగంజ్ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి ప్రారంభమైన పవిత్రోత్సవాలు శుక్రవారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 3, 4 తేదీల్లో కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

అధ్వానంగా పార్కులు

- దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు
- ప్రహరీలను కూల్చిన ఆకతాయిలు
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారిన వైనం
- ఇదీ పద్మావతి కాలనీలోని పార్కుల దుస్థితి



పార్కులో మొలిచిన పిచ్చిమొక్కలు

పద్మావతి కాలనీ(మెట్టుగడ్డ): నిత్యం ఉరుకులు.. పరుగులతో సాగుతున్న జీవితానికి కొంత ఆహ్లాదాన్ని, ఉపశమనాన్ని ఇచ్చేవి పార్కులు. నెలలో కనీసం ఒక్కరోజైనా కుటుంబంతో కలిసి పార్కుల్లో కూర్చొని సేద తీరితే మనసుకు ఉల్లాసం కలుగుతోంది. కానీ అలాంటి పార్కుల పరిస్థితి అధ్వానంగా మారింది. పద్మావతి కాలనీలో ఉన్న రెండు పార్కులు కాలనీ వాసులకు ఆహ్లాదాన్ని ఇవ్వడం లేదు. వాటిని అభివృద్ధి చేయాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

● పద్మావతికాలనీ నివసించే వారంతా ఉద్యోగస్తులు కావడం విశేషం. 20ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ కాలనీలో సొసైటీ నుంచి మూడు పార్కులు ఏర్పాటు చేసుకున్నారు. అందులో ఒక పార్కు స్థలం కబ్జాకు గురై కోర్టులో కేసు నడుస్తుంది. మిగతా రెండు పార్కులు ఉన్నా అవి నిరుపయోగంగా మారాయి. అందులో ఒక పార్కు స్థలంలో ఆంజనేయస్వామి దేవాలయం ఉంది. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఈ పార్కు ప్రస్తుతం అధ్వాన స్థితిలో ఉంది. పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. ఆడుకోవడానికి ఆట వస్తువులు లేవు. భూమి కూడా గుంతలు మిట్టలుగా ఉంది. కనీసం ఆడుకోవడానికి కూడా వీలు లేకుండా ఉంది. అదేవిధంగా లిటిల్‌స్కాలర్స్ పాఠశాల పక్కన ఉన్న మరో పార్కు కూడా అధ్వానంగా తయారైంది. ఈ రెండు పార్కులకు చుట్టూ ప్రహరీ ఉన్నప్పటికీ అక్కడక్కడ గోడలు పగలగొట్టి రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉదయం పూట మాత్రం ఆ పార్కులో పిల్లలు క్రికెట్ వంటి ఆటలు ఆడుకుంటూరు. అందులో కూడా పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి చూడడానికి అధ్వానంగా కనిపిస్తుంది. అయితే ఈ రెండు పార్కులు అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కొన్నేళ్లుగా మున్సిపల్ అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్కరు కూడా పట్టించుకోలేదు. ఇటీవల పార్కులను అభివృద్ధి చేసేందుకు గతనెల 27న శిలాఫలకం వేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు కూడా ప్రారంభించారు. పార్కును అభివృద్ధి చేయిస్తే కాలనీవాసులతో పాటు చుట్టుపక్కల కాలనీ వాసులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని, త్వరితగతిన పార్కులను అభివృద్ధి చేయాలని వేడుకుంటున్నారు.

రెండు నెలల్లో పార్కులను అందుబాటులోకి తెస్తాం



కాలనీలోని పార్కుల అభివృద్ధి కోసం కౌన్సిల్‌లో కూడా తీర్మానం చేశాం. లిటిల్ స్కాలర్స్ స్కూల్ వద్ద ఉన్న పార్కుకు రూ. 29 లక్షలు కేటాయించాం. ఇందుకు సంబంధించి శిలాఫలకం కూడా వేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభించాం. అదేవిధంగా ఆంజనేయస్వామి గుడి ఉన్న పార్కుకు కూడా మరో రూ. 25 లక్షలు కేటాయించాం. దాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. అదే పార్కు స్థలంలో కమ్యూనిటీ హాల్ కూడా నిర్మించాం. త్వరలో దాన్ని ప్రారంభించి అందుబాటులోకి తెస్తాం. మరో రెండు నెలల్లో పార్కుల అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తాం. ఆట పరికరాలు ఏర్పాటు చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు.

- కట్టా రవికిషన్‌రెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్

'4లోగా దరఖాస్తు చేసుకోవాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఈ నెల 4లోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ సోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 20ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన వారు అవార్డులకు అర్హులన్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా పూర్తిచేసిన దరఖాస్తులను డీఈఓ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు.

మూసివేసిన పాఠశాలను కొనసాగించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: పిల్లలు లేరన్న సాకుతో జిల్లా విద్యాశాఖ మూసివేసిన పాఠశాలను వెంటనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ.సుదర్శన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాఠశాలను మూసేయొద్దని సూచించారని జిల్లాలో ఇప్పటి వరకు మూసివేసిన పాఠశాలలను తెరిపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.

ఎన్ సీసీకి విద్యార్థుల ఎంపిక

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రం సమీపంలోని జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్‌కళాశాలలో మంగళవారం ఎన్ సీసీ ఎంపికలు నిర్వహించారు. విద్యార్థులకు పరుగుపందెం, మౌఖిక, గ్రూప్ డిస్కర్షన్ తదితర పరీక్షలను నిర్వహించి 32మందిని ఎంపికైనట్లు ఎన్ సీసీ సూపరింటెండెంట్ బీర్‌సింగ్ అసోసియేట్ ఎన్ సీసీ అధికారి వాణిశ్రీ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.మురళి, కల్నల్ సందీప్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

'స్కాలర్‌షిప్ మంజూరు చేయండి'

మహబూబ్‌నగర్ టౌన్: స్కాలర్‌షిప్ మంజూరు చేసి తనను ఆదుకోవాలని స్థానిక వెంకటేశ్వరకాలనీలోని ఠాగూర్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న సమీనారూహి అధికారులకు విన్నవించుకొంది. స్కాలర్‌షిప్ మంజూరు కోసం సీఎం, కలెక్టర్, డీఆర్‌ఓకు వినతిపత్రాలు ఇచ్చినారని పేర్కొంది. ప్రభుత్వ మైనార్టీ గురుకుల స్కూల్‌కు దరఖాస్తు చేసుకున్న తనకు సీటు రాలేదని, తనకు స్కాలర్‌షిప్ ఇచ్చేలా చూడాలని కోరింది

13వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

పాలమూరు: వర్గీకరణ చేపట్టాలని జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 13వ రోజుకు చేరాయి. ఎమ్మార్పీఎస్ నాయకులు కావలి క్రిష్ణయ్య, డంగు అంజనేయులు, కొండన్న, నీలప్ప పాల్గొన్నారు.

లక్ష ఉద్యోగాలు ఎక్కడ..?

- ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తోంది
- టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణిని వెంటనే తొలగించాలి
- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీధర్


అధికారులకు వినతిపత్రాన్ని అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అఖిలభారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ శ్రీధర్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు కేసీఆర్ ఎన్నో హామీలు ఇచ్చి నిరుద్యోగును మోసం చేశారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఇప్పటి వరకు ఒక నోటిఫికేషన్ ఇవ్వలేదని, ఇందుకు చైర్మన్ ఘంట చక్రపాణి బాధ్యుడిని చేస్తూ తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెంటనే 30యాక్ట్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా నాయకులు శివ, మహేష్, నిఖిల్, సుదర్శన్, రఘు, గుణశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సమాచార చట్టంపై అవగాహన

పాలమూరు: సమాచార చట్టంపై అవగాహన సదస్సును ఆగస్టు 3న జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నట్లు చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, సహాయ కార్యదర్శి దీప్తిలో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార కమిషన్‌ను నియమించాలని సమాచారాన్ని సక్రమంగా ప్రజలకు అందించాలనే అంశాలతో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సుకు మహిళలు, విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఢిల్లీలో నిరసన చేపట్టిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

పాలమూరు: వర్గీకరణ చేసేందుకు శీతకాలం పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మహబూబ్‌నగర్‌కు చెందిన కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సింగిరెడ్డిపరమేశ్వర్, రాయికంటి రాందాసు, పి.రమేశ్ , ఎల్.రమేశ్ , రాజుల బృందం ఢిల్లీకి వెళ్లింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ నాయకులు దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడటం మానుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టేందుకు సహాకరించాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టించాలని డిమాండ్ చేశారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసూకి
మహేశ్వరి	అర్ధరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారకన్

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బీర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

జములమ్మకు భక్తుల విశేష పూజలు

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో వెలసిన జములమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు విశేషపూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారికి నైవేద్యం సమర్పించి చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

అక్రమ మైనింగ్‌కు నెమలి బలి ?


మృతి చెందిన నెమలి

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ :కొల్లాపూర్ మండలం సింగోటం సమీపంలో బొల్లిగట్టు పై మైనింగ్ తవ్వకాల నిర్వాకం జాతీయ పక్షి ని బలితీసుకుందా? తవ్వకాలు జరిపేచోట నెమళ్లు సంచరిస్తుంటాయని తవ్వకాలవల్ల వాటి ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందని పర్యావరణ ప్రేమికులు చేస్తున్న హెచ్చరికలు వాస్తవమయ్యాయా? మంగళవారం సింగోటం సమీపంలోని అగ్రహారంవద్ద నెమలి మరణం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆదరాబాదరగా నెమలిని దహనం చేయడంవెనుక కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అగ్రహారంవద్ద జాతీయపక్షి నెమలి కుక్కకాటుకు గురైందని అగ్రహారంతో సంబంధంలేని కొల్లాపూర్ నగర పంచాయతీ సిబ్బంది గాయపడిన నెమలిని ఫారెస్టు కార్యాలయానికి తెచ్చి హల్‌చల్ సృష్టించారు. దానికి చికిత్స అందించామని, అది మృతి చెందిందంటూ వన్యప్రాణుల సంరక్షణాచట్టానికి భిన్నంగా దహనం చేయడం గమనార్హం.

గుండె పోటుతో హెచ్ఎం మృతి


చెర్లపల్లి రాజు (ఫైల్)

కోడేరు: గుండె నొప్పితో ప్రధానోపాధ్యాయుడు చెర్లపల్లి రాజు మృతి చెందారు. కోడేరుకు చెందిన రాజు(35)జనుంపల్లి పంచాయతీ వార్లగుడిసెలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం 8గంటల ప్రాంతంలో ఛాతిలో నొప్పివస్తోందని భార్యకు చెప్పడంతో వెంటనే డాక్టర్‌ను పిలుచుకొచ్చి చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో వెంటనే 108లో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి ఇద్దరు భార్యలు, ఒక కుమారుడు ఉన్నారు. రాజు మరణ వార్త తెలియగానే మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ సర్పంచ్ కవిత, వేణుగోపాల్ యాదవ్‌లు సంతాపం వ్యక్తం చేశారు.

వేళకు బస్సులు నడపాలని విద్యార్థులు ధర్నా


మట్లాడుతున్న రాజశేఖర్‌గౌడ్

కోడేరు: సమయ పాలన ప్రకారం బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తుర్కదిన్నె గ్రామంలో విద్యార్థులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి రోజు వనపర్తి నుంచి కోడేరుకు వచ్చే బస్సులు సమయ పాలన ప్రకారం రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతిరోజు మాచుపల్లి, సింగాయిపల్లి, తుర్కదిన్నె, ముత్తిరెడ్డిపల్లి, నాగులపల్లిల నుంచి దాదాపు 150మంది విద్యార్థులు కోడేరుకు వస్తున్నారని, బస్సుల్లేనికారణంగా క్లాసులకు సమయం సరిపోవడం లేదన్నారు. బస్సులను సమయ పాలన ప్రకారం నడపాలని వారు డిమాండ్ చేశారు.

తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం


పెంట్లవెల్లిలో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న జంగమ్మ

పెద్దకొత్తపల్లి:తల్లిపాలు తాగించడంవల్ల పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని పెద్దకొత్తపల్లి సర్పంచ్ సుల్తాన్నమ్మ అన్నారు, మంగళవారం స్థానిక అంగన్ వాడి సెంటర్-1లో తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు ఆరునెలలవరకు తల్లిపాలు తాపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, జ్యోతి, అంజనమ్మ, ఖాజాబి, ఆయా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: తల్లిపాలు బిడ్డకు ఇవ్వటం వలన ఆరోగ్యంతో పాటు ఎన్నో రోగాలనుండి వారిని కాపాడుకోవచ్చని అంగన్ వాడి సూపర్‌వైజర్ జంగమ్మ అన్నారు. స్థానిక అంగన్ వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవ సందర్భంగా చిన్న పిల్లల తల్లిదండ్రులకు తల్లి పాలపై అవగాహన కల్పించారు.

ఇంటింటికీ తాగునీరు

కొల్లాపూర్: కొల్లాపూర్ నగర పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీరందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచబ్యాక్ నిధులు రూ.40 కోట్ల, 10లక్షలతో సింగోటం శ్రీవారి సముద్రం నుంచి కొల్లాపూర్ పట్టణానికి తాగునీరందించేందుకు కావాల్సిన నీటిట్యాంక్‌ల నిర్మాణాలకు మంగళవారం మంత్రి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో మాధవ స్వామి ఆలయ సమీపంలో, జమ్మన్ గట్ట కాలనీలో కూడా ట్యాంక్‌ల పనులను ప్రారంభించారు. త్వరలోనే పనులను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిరంజన్ రావు, జడ్పీటీసీ హన్మంత్ నాయక్, నగర పంచాయతీ కమిషనర్ రామలింగం, మార్కెట్ వైస్ చైర్మన్ ఎండి.ఎక్బాల్ టీఆర్ఎస్ నాయకులు నరసింహారావు, రఘుపతిరావు, రహీంపాష, సుదర్శన్ గౌడ్, అంజన్ కుమార్, కృష్ణమ నాయుడు, బాలస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అదనపు తరగతి గదుల పనుల ప్రారంభం

కొల్లాపూర్ పట్టణంలోని గాంధీ ఉన్నత పాఠశాలలో రూ.23 లక్షలతో నిర్మించిన నాలుగు అదనపు తరగతి గదులను మంత్రి జూపల్లి ప్రారంభించారు.. నూతనంగా నిర్మించిన తరగతి గదులను ఎంఈవో శ్రీనివాస్‌చారి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్ లో రాణించాలన్నారు. అలాగే పాఠశాలకు అదనంగా మరో రెండు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.16 లక్షలు, విద్యార్థులకు కంప్యూటర్ సౌకర్యం కోసం రూ.ఐదు లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. పాఠశాల ఆవరణంలో వాటర్ ట్యాంకు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

గాంధీజీకి నివాళి..

గాంధీ ఉన్నత పాఠశాలలో మహాత్మ గాంధీ విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో హరిత హారంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, షబ్బీర్‌అలీ, కురుమయ్య, రంగినేని కృష్ణ, శేఖర్‌గౌడ్, అరుణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ తొలగించాలని మంత్రికి మొర

కొల్లాపూర్ పట్టణంలోని కృష్ణుని వీధిలో సెల్ టవర్ వేశారని, దాన్ని వెంటనే తొలగించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్థానిక మహిళలు మొరపెట్టుకున్నారు. టవర్ ఏర్పాటు మూలంగా తమకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి టవర్‌ను తొలగించేందుకు చర్యలు చేపడుతాం అని వారికి హామీ ఇచ్చారు.

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

విద్యారంగం సమస్యలను పరిష్కరించాలి

కొల్లాపూర్: ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, టీఎస్ టీఎస్‌పీని ప్రక్షాళన చేయాలని, లక్ష ఉద్యోగాలను భర్తీ చేయాలని మంగళవారం ఏబీవీపీ నాయకులు డీటీ ఎండి.ఎక్బాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ తాలుకా కన్వీనర్ మెంటే శివకృష్ణ, భాను, శ్రీకాంత్, లింగస్వామి, శివ, నాగరాజు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటాం

- బుడగ జంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య



పెద్దకొత్తపల్లి దీక్షలో మాట్లాడుతున్న కృష్ణయ్య

పెద్దకొత్తపల్లి: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించేవరకు తమ దీక్షలు కొనసాగుతాయని బుడుగజంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రలోని బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలు మంగళవారానికి 10వరోజుకి చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేపడతామన్న మాటను నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బొల్లి రామకృష్ణ, మండల ఇన్ చార్జి స్వామి నర్సింహ, రమేష్, సిద్ధార్థ, రాజు, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

కోడేరు: స్థానిక బస్టాండ్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ నాయకులు ఆది సోమనాథ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలన్నారు. వర్గీకరణ వ్యతిరేఖంగా ఉన్న పార్టీలకు బుద్ధి చెపుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆది రాజు, రామకృష్ణ, లాల్, కిరణ్, రమేష్, అర్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి

పెంట్లవెల్లి: ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందర చేస్తున్న రిలే దీక్షలు మంగళవారం కొనసాగాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎదుల రాములు, బత్తిని పరుశరామ్, బత్తిని రామచంద్రయ్య, వెంకటేష్, నాగరాజు, బాలకృష్ణ, భాస్కర్ తదితరులున్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

- తెలుగు మత్స్య కారుల సంప్రదాయ సంఘం మండల ఉపాధ్యక్షుడు దేవేందర్

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని సింగోటం గ్రామంలోని దొంగ బాలయ్య చెరువులో సోమవారం వేలాది చేపలు చనియిపోవడంపై తెలుగు మత్స్య కారుల సంప్రదాయ సంఘం మండల ఉపాధ్యక్షుడు దేవేందర్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని తెలుగు మత్స్య కారుల సంప్రదాయ సంఘం కార్యాలయంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు దేవేందర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మత్స్య కారులకు చేపల వేటనే జీవన ఆధారం అన్నారు. చెరువులో దుండగులు విష ప్రయోగం చేసి ఉంటే వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాని కోరారు. ఒక వేళ విష ప్రయోగం జరగకుంటే చెరువుపై ఆధార పడి జీవనం చేస్తున్న 500 కుటుంబాలకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం తెలుగు మత్స్య కారులకు నష్ట పరిహారం చెల్లించాలని వారు కోరారు. ప్రభుత్వమే చేప పిల్లలను ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలుగు మత్స్య కారుల సంప్రదాయ సంఘం నాయకులు పిట్టల నరసింహ, గువ్వల గోపీ, పి, శ్రీనివాసులు, రమేష్, రామారావు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్

పేదలకు అన్నదానం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ చౌరస్తాలో న్యూటౌన్ ఫ్రెండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి రోజు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఈ అన్నదాన కార్యక్రమానికి మాజీ మంత్రి టి.చంద్రశేఖర్ హాజరై పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యూటౌన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. సభ్యులు బురానొద్దిన్, సయ్యద్ ఇబ్రహీం, నల్లమద్ది సురేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, సతీష్, రమేష్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, జి.శశిధర్‌రెడ్డి, మురళికృష్ణ, డీకె నాయి, దేవేందర్, అనంతయ్య, శంకర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

- నాట్యంలో మెరుస్తున్న ఆణిముత్యం
- ప్రముఖుల ప్రశంసలు
- బాల్యం నుంచి మక్కువ
- పలు చోట్ల ప్రదర్శనలు

నృత్య 'పూజ'


నృత్యం చేస్తున్న పూజ (ఫైల్)

మహబూబ్‌నగర్ టౌన్: నృత్య కళాకారిణి పూజ చూపిస్తున్న ప్రతిభ వర్ణణాతీతం. చిన్నప్పటి నుంచి కళలపై ఉన్న ఉన్న మక్కువతో ఆమె నృత్యాన్ని నేర్చుకున్నారు. ఆమె నాట్యంతో ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నారు.ప్రతి విద్యార్థికి విద్యతో పాటుగా కళలపై కూడా మక్కువ పెంచుకోవాలని నృత్య కళాకారిణి పూజ పేర్కొంటున్నారు. ఆయా రంగాల్లో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమన్నారు. ఐదవ తరగతి చదువుతున్నప్పటి నుంచే స్థానిక చైతన్య స్కూల్‌లో పలు ప్రోగ్రామ్‌లలో పాల్గొన్నారు. స్థానిక బాలభవన్ లో వేసవి శిబిరంలో పాల్గొని అక్కడ సత్యం మాస్టర్ శిక్షణలో నృత్యంపై ఆసక్తి పెంచుకున్నానని అంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎం.ఫార్మసి చదువుతూ కళాశాలలో జరిగే కార్యక్రమంలో విరివిగా పాల్గొంటానని,నృత్యంవల్ల మనలో ఉన్న భయం పోవడమే కాక ఏకాగ్రత పెంచుతాయ న్నారు.

● రవీంద్రభారతిలో గిరిజన నృత్యం

తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు బాల్‌భవన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో గిరిజన నృత్యం చేశానని ఇది ఒక తీపిగుర్తు అన్నారు. ఎందరో ప్రముఖులు అభినందించారు.

● తల్లిదండ్రుల ప్రోత్సాహం మరవలేను



చిన్న వయస్సులోనే కార్యక్రమంలో పాల్గొనేం దుకు తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహించారని, ప్రతి స్కూల్ , కళాశాలల ప్రోగ్రామ్స్‌లో స్నేహితురాలు ప్రోగ్రామ్‌లో పాల్గొనమని ఒత్తిడి తెచ్చారు. తాను కార్యక్రమంలో నృత్యం చేస్తున్నప్పుడు స్నేహితురాలు అభినందనలు ఎప్పటికి మరిచిపోనన్నారు.


కళాశాలలో నృత్యం చేస్తున్న కళాకారిణి (ఫైల్)

దమ్ముంటే రాజీనామా చేయించి గెలిపించుకోండి

● టీఆర్‌ఎస్ నేతలకు కాంగ్రెస్ కౌన్సిలర్ల సవాల్

రాజేంద్రనగర్: పాలమూరులో టీఆర్‌ఎస్‌నేతలు నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని ఒక పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లను బలవంతంగా పార్టీలో చేర్చుకుంటున్నారని కాంగ్రెస్ కౌన్సిలర్లు మండిపడ్డారు. మంగళవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కట్ట రవికిషన్ రెడ్డి , కౌన్సిలర్ లక్ష్మణ్‌యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్యే ఇతర పార్టీలకు చెందిన కౌన్సిలర్లును భయపెట్టి ప్రలోభాలకు గురి చేసి వార్డుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నిధులు ఇస్తానని ఆశ చూపుతూ పార్టీల్లో చేర్చుకుంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటికి 7గురు కౌన్సిలర్లు టీఆర్‌ఎస్‌లో చేరారని దమ్ముంటే వారిచే రాజీనామా చేయించి టీఆర్‌ఎస్ గుర్తుపై గెలిపించుకోవాలని సవాల్‌చేశారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ తాత్కాలిక ఆనందం పొందుతున్నారని ప్రజలు అంత గమణిస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు గంజి ఆంజనేయులు, పాష, రావులు అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ ఆకస్మిక తనిఖీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఏనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ సోమిరెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ప్రార్థన చేయించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలని సూచించారు.

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకే శిక్షణ

మహబూబ్‌నగర్ క్రీడలు: విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకే జిల్లాస్థాయిలో క్రీడాపాఠశాలలకు ఎంపికైన విద్యార్థులకు ఉచిత శిక్షణ క్యాంపును నిర్వహించినట్లు డీవైఎస్‌ఓ సత్యవాణి తెలిపారు. శిక్షణ ముగింపు సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడారు. హకీంపేట క్రీడాపాఠశాలల ఎంపికలు ఈ నెల 7, 8 తేదీలలో ఉంటాయన్నారు. కార్యక్రమంలో కోచ్ లు ఖలీల్, సునీల్, మునీర్ పాల్గొన్నారు.

అమ్మాయిని వేధిస్తున్న వక్తిపై కేసు

మహబూబ్‌నగర్ క్రైం: పెళ్లి చేసుకోమని వెంటపడుతున్న ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని న్యూటౌన్ కు చెందిన ఓ అమ్మాయిని పెళ్లి చేసుకోమని వేధించేవాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో మంగళవారం ఇంట్లోంచి లాక్కొచ్చి కొట్టడంతో బాధితురాలు టూటౌన్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు యువకుడిపై 354, 506 సెక్షన్ల కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముత్తు సుందరం ఆశయాలు ఆదర్శనీయం

పాలమూరు: అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ ముత్తు సుందరం ఆశయాలు ఆదర్శనీయమని టీఎన్ జీవోస్ నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్ జీవోస్ భవనంలో ముత్తు సుందరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు రక్షణ కల్పించాలి

● సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఆడపిల్లలను తల్లికడుపులో ఉన్నప్పుడే తుంచివేస్తున్నారని, ఈ సాంస్కృతి మారాలని సీనియర్ సివిల్‌జడ్జి శ్రీవిద్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలోన్యాయ అవగాహన సదస్సు - న్యాయ విజ్ఞాన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ బిబి.జైనాబ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రవికుమార్‌యాదవ్, సీనియర్ న్యాయవాది పుల్లయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత్ రెడ్డి, కళాశాల సమన్వయకర్త మంజుల, నుజ్జద్‌నజీమ్, పుష్పలత, మంజుల, రాజేశ్వరి, మాతేశ్వరి, కవిత, మధుసూదన్ , సుధాకర్‌రెడ్డి, రాంచం దర్‌జీ, చంద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రక్కు-లారీ ఢీ.. కూలిన చెట్టు

● స్తంభించిన ట్రాఫిక్

● రైతు బజార్ వైపు వాహనాలను మళ్లించిన పోలీసులు

పాలమూరు: పట్టణంలోని క్లాక్‌టవర్ సమీపంలో ట్రక్కు-లారీ ఎదురెదురుగా రావడంతో పెద్దమాను దెబ్బ తింది. ట్రాఫిక్ సీఐ అమరేందర్‌రెడ్డి, ఎస్‌ఐ కృష్ణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.... కర్నాటక నుంచి తాండూరు, హన్వాడ మీదుగా బోయపల్లి రైల్వేగేట్ మీదుగా క్లాక్‌టవర్ వైపు పెద్దట్రక్కు వస్తోంది. క్లాక్‌టవర్ నుంచి పాతబస్టాండ్ వైపు మరోలారీ వెళ్తున్న క్రమంలో రెండు ఎదురయ్యాయి. పాత రాధ టాకీసు ఎదురుగా ఉన్న పెద్ద వేప చెట్టును ఢీకొంది. దాంతో వేపచెట్టుకు ట్రక్కు తగలటంతో కదలకుండా ఉండిపోయింది. దాంతో ట్రాఫిక్ పోలీసులు విషయం గమనించి మునిసిపల్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దాంతో శానిటరీఇన్‌స్పెక్టర్ సయ్యద్‌మైనద్దీన్ , వజ్రంల బృందం రంపం మిషన్ లతో కొమ్మలను తొలగించారు. రెండు భారీ వాహనాల రోడ్డుకు అడ్డంగా నిలువడంతో ట్రాఫిక్‌ను రైతుబజార్‌వైపుకు మళ్లీంచారు.

327చొరవతోనే విద్యుత్ కార్మికుల విలీనం

● రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ మోహన్ , బాలరాజు

పాలమూరు: తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ - 327, టీటఫ్ ప్రత్యేక చొరవతోనే రాష్ట్రంలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం విద్యుత్ శాఖలో విలీనం చేసిందని 327 రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్ మోహన్ , బాలరాజు తెలిపారు. జూలై 31న ఎవరో కోర్టులో కేసువేయటంతో ఆటంకమైందని తెలియడంతో మంగళవారం జిల్లాకేంద్రంలోని విద్యుత్ భవన్ ఎదుట, తెలంగాణ చౌరస్తాలో విద్యుత్ కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈసందర్భంగా జగన్ మోహన్ , షాహెద్‌అలీలు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఒక కార్మికుడు పర్మనెంట్ కాదని తెలిసిన శ్రవన్ కుమార్ అనే ఉద్యోగి, కాంట్రాక్టర్లు కోర్టులో పిటిషన్ వేయటంతో కొంత గందరగోళం నెలకొందన్నారు. పిటిషన్ ను మంగళవారం కోర్టు కొట్టివేసిందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే వివిధ సంఘాల ఆధ్వర్యంలో కూడా నిరసన వ్యక్తం చేశారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగులను సత్కరించిన ఎస్పీ

మహబూబ్‌నగర్ క్రైం: పోలీస్‌శాఖలో సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ పొందడం బాధకరమని ఎస్పీ రెమారాజేశ్వరి అన్నారు. జూలై మాసానికి పదవీవిరమణ పొందిన ఉద్యోగులను మంగళవారం ఆమె తన కార్యాలయంలో సత్కరించారు.పదవీవిరమణ పొందిన వారిలో ఎస్సై ఖాసీం, ఏఎస్సైలు దేవన్న, అబ్దుల్ వహీద్ నర్సిరెడ్డి, అబ్దుల్‌రహీం, కానిస్టేబుళ్ళు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

● కోయిలకొండ పోలీస్‌స్టేషన్ లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న లక్ష్మప్ప కుమార్తె దీపిక వరంగల్ కాకతీయ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా ఎస్పీ మంగళవారం ఆ విద్యార్థిని సత్కరించింది.

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

రంగులు వేయండి




బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I could-n't, how could I? You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association



ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	


నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?


రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.



చుక్కలు కలపండి




దారి కనుక్కోండి



చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్ ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్ టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్ కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: --------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : ---------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : ------------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్ . దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్ కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంథి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్ . అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్ సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్ డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్ సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్ సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్ డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్ సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్ (డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్ వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్ ' గ్రంథ రచయిత ఎవరు?


హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్ పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్ దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్ జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లిన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్ ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లిన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్ జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్ సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)-కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్ కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్ సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్ సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్ (మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

sUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40
PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00
PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40
PVR FROUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX GVK One Mall 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
BIG Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
BIG Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
MIRAJ ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
ASIAN LAXMIKALA CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA MOVIEPLEX - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas **మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00**

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC Cinemas **ప్రతిమ ఎ/సి - కరీంనగర్** | SVC Cinemas **కృష్ణ కళామందిర్ - జనగాం** | SVC Cinemas **శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం** Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్ పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్ పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి


శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC CINEMAS మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15

PVR INORBIT MALL ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20

PVR RK COMPLEX ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00

PVR CENTRAL MALL సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00

PVR FORUM MALL ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45

BIG Cinemas AMEERPET ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45

Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

SVC CINEMAS సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

Cinépolis అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45

TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30

Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35

దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40

ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15

INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00

INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30

ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15

ASIAN SHAH SHAHENSHAH షహెన్ షా - చింతల్ - 11.30,2.15,9.15

ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

శుక్రవారం నుండి:

BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్

సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం

శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

కృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్

SSV సినీపార్క్ 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు

SVC CINEMAS **ప్రతిమ** ఎ/సి - కరీంనగర్

SVC CINEMAS **దేవి** 70 ఎ/సి - జనగాం

SVC CINEMAS **రామకృష్ణ** ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్కుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

శుక్రవారం నుండి

వెంకటేశ్వర - ఆమనగల్
బాలాజి - దమ్మాపేట
లక్ష్మి శ్రీనివాస - ఎన్కూర్
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
కమల ఎ/సి - భైంసా
శ్రీలక్ష్మి - డోర్నకల్
అచ్చిరెడ్డి - హోలియ
దుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
శ్రీనివాస - కడ్తాల్

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే రోడ్డు ప్రమాదాలు

● ఆర్టీసీ డ్రైవర్లలో క్రమశిక్షణ ● ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్



ఉత్తమ డ్రైవర్ రామ్మోహన్ ను సన్మానిస్తున్న ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్

కల్వకుర్తి అర్బన్ : వాహన చోదకుల నిర్లక్ష్యం వల్లే 80శాతం వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని నాగర్‌కర్నూల్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ అన్నారు. డ్రైవింగ్‌లో ఆర్టీసీ డ్రైవర్లు క్రమ శిక్షణ కలిగి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 12లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని, భారతదేశంలో 1.50లక్షల మంది చనిపోతుండగా.. నాగర్‌కర్నూల్ జిల్లాలో గత సంవత్సరం 155మంది మృతి చెందారని ఆయన వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఆర్టీసీ డిపోలో రీజినల్ స్థాయి ప్రమాద రహిత వారోత్సవాలు 2017 ముగింపు కార్యక్రమం జరిగింది. ఆర్ఎం వినోద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్, ఆర్టీసీ విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ వెంకట్రావ్, కల్వకుర్తి డీఎస్పీ పీ.రమాకాంత్ రావు, ఎంవీఐ అనూప్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నేషనల్ హైవే 44 షాద్‌నగర్ ఏరియాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో శవాలను గుర్తించలేని స్థితిలో బుట్టిలో వేసుకెళ్లిన పరిస్థితులున్నాయన్నారు. సేఫ్టీ డ్రైవింగ్‌ను డ్రైవర్లు అలవర్చుకోవాలని, వాహనాలను నడిపేటప్పుడు సెల్‌ఫోన్ కానీ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించరాదని సూచించారు. డ్రైవర్ వృత్తిలో 30 సంవత్సరాలు పనిచేసి ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చేయని డ్రైవర్లు ఎం.ఎ .రహెమాన్ ను, కేఆర్‌కేరెడ్డి, నర్సింహులను ఎస్పీతోపాటు జాయింట్ డైరెక్టర్ వెంకట్రావ్ , ఆర్ఎం వినయ్‌కుమార్‌లు నగదుతోపాటు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రమాద రహిత డ్రైవింగ్‌కు గల కారణాలను ఎం.ఎ. రహెమాన్ ను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు డిపో ఆవరణలో ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్, విజిలెన్స్ జేడీ వెంకట్రావ్, డీఎంలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కల్వకుర్తి డీఎం సుధాకర్‌యాదవ్, డీవీఎం మహేష్, పూర్వపు పాలమూరు జిల్లాలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల్ జిల్లాల పరిధిలోని డీఎంలు, డ్రైవర్లు, కార్మిక సంఘం నాయకులు యాదయ్య, రవి, సాయిరెడ్డి, చారి తదితరులు ఉన్నారు.

సైకాలజిస్ట్ లక్ష్మణ్‌కు జీవిత సాఫల్య అవార్డు



శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న లక్ష్మణ్

అచ్చంపేట: నల్లమల ప్రాంతం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం అప్పాయిపల్లి గ్రామ పంచాయతీ మల్లోని చెరువుతండాకు చెందిన సైకాలజిస్ట్ లక్ష్మణ్‌ను జీవితసాఫల్య పురస్కారం వరించింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తూ ఇప్పటివరకు దాదాపు 16 లక్షల మందికి శిక్షణ ఇచ్చినందుకుగాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌లో జీవన సాఫల్యం అవార్డును మంగళవారం శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా హైదరాబాద్‌లో అందజేశారు. నల్లమలలో అత్యంత వెనబడిన ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ ఈ ఘనత సాధించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విడుదలయ్యాక.. మళ్లీ జైలుకు రావొద్దు

- ఖైదీలలో మార్పు కోసమే ఉన్నతి
- రిటైర్డ్ సైకాలజీ హెచ్‌ఓడి ప్రొఫెసర్ బీనా



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ బీనా

మహబూబ్‌నగర్ క్రైం: ఒకసారి తెలిసో, తెలియక తప్పుచేసి జైలుకు వచ్చినవారు తిరిగి జైలుకు రాకుండా మారిన మనుషుల్లా బయటకు రావాలన్నదే తమ లక్ష్యమని ఉస్మానియా రిటైర్డ్ సైకాలజీ హెచ్‌ఓడి ప్రొఫెసర్ బీనా అన్నారు. జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో పరివర్తన కోసం ఉన్నతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సైకాలజీ ప్రొఫెసర్ బీనా ఈ శిక్షణ తరగతులను రాష్ట్రంలోని అన్ని జైళ్లల్లో ఖైదీలకు శిక్షణ ఇస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం జిల్లా జైలులో శిక్షణ తరగతులను జైలు సూపరింటెండెంట్ దశరథరాంరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఖైదీల శిక్షణ కోసం ప్రత్యేక ఏసీ గదిని ఏర్పాటుచేశారు. మూడువారాలకు ఒక బ్యాచ్ క బ్యాచ్ క 30 మంది చొప్పున శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము ఇప్పటివరకు తొమ్మిది జైళ్లలో 886 మందికి శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణలో 400 మంది విడుదలైయ్యారని, వారిలో కేవలం 12 మంది మాత్రమే రెండోసారి తప్పుచేసి జైలుకు రావడం జరిగిందని, మిగతా వారిలో శిక్షణ ద్వారా స్పష్టమైన మార్పు వచ్చిందన్నారు. జిల్లా జైలులోనూ శిక్షణ అనంతరం పరివర్తన వస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. శిక్షణ కౌన్సెలింగ్ ద్వారా చేసిన తప్పులను మళ్లీ చేయకుండా ఉండేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. దీనివల్ల నేరాలు తగ్గించి నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. జైలు సూపరింటెండెంట్ దశరథరాంరెడ్డి మాట్లాడుతూ నేర రహిత సమాజం కోసం ఇప్పటికే జైళ్ల శాఖ డీజీ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత చేపట్టిన సంస్కరణల కారణంగా 25-30 శాతం నేరాల సంఖ్య తగ్గిందన్నారు. మరో రెండేళ్లలో జైళ్లలో ఖైదీల సంఖ్య తగ్గిపోయి పక్క రాష్ట్రాలకు జైళ్లను అద్దెకివ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో జైలర్లు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో పురోగతి కన్పించాలి

- లేకపోతే ఇంటికే..
- పనులకు కూలీలు రాకుంటే ఏంచేస్తున్నారు..?
- పలు మండలాల్లో 10-15 శాతం మాత్రమే లక్ష్యాలు
- ఉపాధి ఉద్యోగులకు కలెక్టర్ హెచ్చరిక


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్: ఉపాధి హామీ పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయ్.. పలు మండలాల్లో టార్గెట్ 10 శాతం మాత్రమే ఉన్నది.. కూలీలు పనులకు రాకుంటే అధికారులు ఏం పనిచేస్తున్నారు? వారిని పనులకు తీసుకరావాల్సిన బాధ్యత మీకు లేదా? వారం రోజుల్లో పురోగతి కనిపించాలి.. లేకపోతే అందుకు బాధ్యులైన ఉద్యోగులను ఇంటికి పంపిస్తానని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఉపాధి ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం డ్వామా కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ఇచ్చిన టార్గెట్‌లలో 50 శాతం పనులు లక్ష్యాలను అధిగమించాలన్నారు. జాబ్‌కార్డులు పొందిన వారు పనులకు రాకపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీకుంట మండలంలో కూలీలు తక్కువ సంఖ్యలో హాజరవడానికి గల కారణాలను అడిగారు. అక్కడ కూలీలు రాకపోతే మీరేం చేస్తున్నారని మండల అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులు అందరికీ సమయం ఇస్తానని ఈలోగా పురోగతి కనిపించాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిడ్జిల్‌లోనూ పనులు తక్కువ సంఖ్యలో సంఖ్యలో జరగడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌ఓ గంగారెడ్డి, డీఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి, డీపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, ఏపీఓలు పాల్గొన్నారు.

అనుకున్న సమయానికి

మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- గ్రిడ్‌వ్యాల్ కవరేజ్ యాక్షన్ ప్లాన్ పై ఇంజనీర్లతో సమీక్ష

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామానికి మంచినీరు అందించే పథకం పనులు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ గ్రిడ్‌వ్యాల్ కవరేజ్ యాక్షన్ ప్లాన్ పై ఆయన మాట్లాడారు. జిల్లాలో 13 వందల వ్యాల్స్ కవరేజ్ ఇప్పటివరకు 1157పూర్తి అయినందున మిగతా వాటి గురించి సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను పనుల్లో ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జూన్, జూలైలోనే పూర్తి కావల్సిన పనులు ఆగస్టు వచ్చినా ఎందుకు పూర్తి కాలేదని అడిగారు. రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత తహసీల్దార్లతో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. భూత్పూర్ రామిరెడ్డిగూడ, బిజినేపల్లి జడ్చర్ల, దేవరకద్ర మండలం గోప్లాపూర్‌లో మిషన్ భగీరథ పనులు జరుగకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల్లో రెండు శాతం పనులు కూ డా పూర్తి కాలేదని సంబంధిత ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి కాంట్రాక్టర్లు పనులు వేగంగా పూర్తి చేయాలని, పనుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని కాంట్రాక్టర్లను, సంబంధిత అధికారులను కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డీఈ పుల్లారెడ్డి, ఏఈలు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'హ్యాండ్లూమ్ డేను ఘనంగా నిర్వహించాలి'

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: ప్రతి జిల్లాల్లో ఈనెల 7న నేషనల్ హ్యాండ్‌లూమ్ డేను ఘనంగా నిర్వహించుకోవాలని చేనేత టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ కమిషనర్ శైలజారామయ్య, ఇన్వర్మేషన్ అండ్ టెక్నాలజీ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్ వివిధ జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం జీఏడీ కాన్ఫరెన్స్ హాల్‌నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. ప్రభుత్వం వచ్చే బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని, గ్రామస్థాయిలో మహిళా సంఘాలు పంపిణీ కార్యక్రమం చేయాలని, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. ఎంగిలిపువ్వు బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ముస్లింలను, క్రిస్టియన్ లను ఈ కార్యక్రమం నుంచి మినహాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆఫీసులో ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించే విధంగా, అలాగే ప్రైవేటు కంపెనీల్లో కూడా ధరించే విధంగా చూడాలని వారు అన్నారు.

'ఆ సంఘం జిల్లాకు సంబంధం లేదు'

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం (వీఆర్‌ఓ)నకు జిల్లాలోని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘానికి ఎలాంటి సంబంధం లేదని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం(వీఆర్వో) మహబూబ్ నగర్ జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడుపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేసి డిప్యూటీ సీఎంకు వినతిపత్రాన్ని ఇవ్వడం సరైంది కాదని ఆయన తప్పుబట్టారు. జిల్లా సంఘంతో ఎలాంటి సంబంధాలు లేకుండా డిమాండ్ చేయడాన్ని ఆయన ఖండించారు. మరోసారి ఇలా జరుగకూడదని హితవు పలికారు.

జనరల్ ఆసుపత్రిలో కాన్పుల సంబరాలు

- ఒకే నెలలో 763 ప్రసవాలు
- సంబురాలు జరుపుకున్న ఆసుపత్రి సిబ్బంది

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. కేసీఆర్ కిట్, అమ్మఒడి పథకంతో గర్భిణులు ఆసుపత్రికి రావడం పెరిగింది. అదేవిధంగా ఓపీ, ఐపీ సేవలు కూడా పెరిగాయి. అయితే, ఒకే నెలలో అత్యధికంగా రికార్డు స్థాయిలో ప్రసవాలు జరగడం ఆసుపత్రి చరిత్రలోనే మొదటిసారి కావడం విశేషం. జనరల్ ఆసుపత్రిలో జూలై నెలలో మొత్తం 763 కాన్పులు జరిగాయి. ఇందులో నార్మల్ డెలివరీలు 437 కాగా, సిజేరియన్ డెలివరీలు 326 అయ్యాయి. గత ఏడాది 4వేల కాన్పులు జరగగా, ఈ ఏడు నెలల్లోనే 3,988 కాన్పులు చేసి రికార్డు నెలకొల్పారు. ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో తక్కువమంది డాక్టర్లు ఉన్నప్పటికీ అత్యధిక కాన్పులు చేయడంపై కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.

కేక్ కట్ చేసిన గైనిక్ విభాగాధిపతి

జనరల్ ఆసుపత్రి చరిత్రలో అత్యధికంగా 763 కాన్పులు ఒకే నెలలో చేయడంతో సిబ్బంది అంతా మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. గైనిక్ విభాగాధిపతి డా.రాధ కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషన్ హాజరై, మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని, ప్రజలకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 763 మంది చిన్నారుల జన్మదినోత్సవాన్ని ఒకేసారి జరుపుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంవో డా.శ్రీనివాసరాజు, ఆయా విభాగాధిపతులు, గైనిక్ విభాగం వైద్యులు, ఎస్ఆర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.